మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 33 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada







# పదేళ్ళ మోడీ పాలనలో పేదలు మరింత పేదలు



- కార్పోరేట్ కంపెనీలకు లక్షలకోట్లు మాఫీ
- రైతులకు మాత్రం మొండిచేయిచూపిన మోడీ
- స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు
- ప్రతి మహిళ ఖాతాలో లక్ష రూపాయల నగదు జమ
- నిరుద్యోగులకు తోణ ఉద్యోగావకాశాలు..ఉపాధి కల్పన
- తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేసిచూపాం
- దేశంలోనూ ఐదు గ్యారెంటీల అమలుకు కట్టుబడి పనిచేస్తాం
- గత సిఎం కెసిఆర్ అధికార దుర్వినియోగంపై విమర్శలు
- మేడిన్ తెలంగాణ బ్రాండ్ రావాలని అకాంక్ష
- తుక్కుగూడ జనజాతర వేదికగా రాహుల్ హామీ

**హైదరాబాద్,ఏప్రిల్ 6 (ప్రజా మంటలు):** నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని పేదలు మరింత నిరుపేదలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీ కేవలం కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే రుణమాఫీ చేశారు గానీ, రైతులకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలోని తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సభ సందర్భంగా న్యాయపత్రం పేరిట మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ.. తాను మేనిఫెస్టో రిలీజ్ చేయడానికే వచ్చానని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇక్కడే తమ గ్యారెంటీలను విడుదల చేశామని.. ప్రజల గొంతుని వినిపించేలా తాజా మేనిఫెస్టోని సిద్ధం చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణలో 30వేల ఉద్యోగాలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని.. మరికొన్ని ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేయబోతు న్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశ ప్రజల మనసులోని మాటలే తమ మేనిఫెస్టోలో ఉన్నాయని.. తామిస్తున్న ఐదు గ్యారెంటీలు తమ మేనిఫెస్టోకి ఆత్మలాంటివని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని.. వారికి ప్రత్యేక్ష శిక్షణ ఇస్తామని.. అన్ని రంగాల్లోని నిరుద్యోగులకు సంవత్సరానికి రూ.1 లక్ష చొప్పున స్టైఫండ్‌తో ట్రైనింగ్ ఇప్పిస్తామని మాటిచ్చారు. ఉద్యోగాలు చేసే మహిళలు.. ఆఫీసులో, ఇంట్లో కలిపి రెండు ఉద్యోగాలు చేస్తున్నారని ప్రశంసించారు. సంవత్సరానికి ప్రతి పేద మహిళకు రూ.1 లక్ష ఇస్తామని, ఆ డబ్బులను నేరుగా బ్యాంకుల్లో వేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో తరహాలోనే దేశంలోనూ కులగణన చేస్తామని, కులగణన చేస్తే అన్ని విషయాలు బయటపడతాయని వెల్లడించారు. దేశంలో ప్రతిరోజూ 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ సిఫార్సుల మేరకు.. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పిస్తామని మాటిచ్చారు. అలాగే.. జాతీయ ఉపాధి హామీ పథకం కింద కార్మికులకు కనీసం వేతనం రోజుకి రూ.400 అందిస్తామని చెప్పారు. భారత్‌లోనే ప్రముఖ కంపెనీ ఓనర్లలో ఒక్కరు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లేరని.. అన్ని రంగాల్లో వారి భాగస్వామ్యం ఉండాల్సినంత లేదని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో కూడా సర్వే చేసి.. భారత్‌లోని ధనం ఎవరి దగ్గర ఉందో బయటపెడతామని అన్నారు. ప్రజల హక్కులను ప్రజలకు తప్పకుండా అందించి తీరుతామని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు. తెలంగాణతో తనకున్నది రాజకీయ సంబంధం కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కుటుంబ సంబంధం అన్నారు. తెలంగాణ ప్రజలు విద్వేషాల బజార్లో ప్రేమ దుకాణాలను తెరిచారు. జీవితాంతం మీకు అందుబాటులో ఉంటానని మాట ఇస్తున్నా. రాష్ట్రం నుంచి చిన్న పిల్లోడు నన్ను పిలిచినా ఇక్కడికి వస్తాను. తెలంగాణ కొత్త రాష్ట్రం. కాంగ్రెస్ పాలనలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. మేడ్ ఇన్ చైనా కంటే.. మేడ్ ఇన్ తెలంగాణ అనే వ్యవస్థగా మారాలి' అని రాహుల్ అన్నారు. తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేసినట్లుగానే.. జాతీయస్థాయిలోనూ కచ్చితంగా అమలుచేసి తీరుతామని రాహుల్ గాంధీ అన్నారు. కొన్ని నెలల క్రితం





## మేము ప్రతిష్టాత్మక రామమందిరం నిర్మించాం

### కాంగ్రెస్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించింది

### ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి కూడా రాలేదు

### అజ్మీర్ సభలో ప్రధాని మోడీ విమర్శలు



**జయపుర,ఏప్రిల్6 (ప్రజా మంటలు):** నవ భారత నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని రాజస్థాన్ అజ్మీర్ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అజ్మీర్ లో పర్యటించారు. ప్రధాని మోదీ రోడ్ షోకు భారీ సంఖ్యలో జనం రోడ్లపైకి వచ్చారు. ప్రధాని మోదీకి చేతులు ఊపుతూ అభివాదం చేశారు. రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు అయన. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశంలో ఎంతో మిగతా 3లో..

## కెసిఆర్ చేసిన ద్రోహానికి బొందంపెట్టాల్సిందే

- కాళేశ్వరం పేరుతో భారీ దోపిడికి పాల్పడ్డారు
- మిషన్ భగీరథలో వేలకోట్ల కుంభకోణం
- చేనేతకు చేసిన ద్రోమం అంతాఇంతాకాదు
- మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, జూపల్లి, పొన్నం




**హైదరాబాద్,ఏప్రిల్ 6 (ప్రజా మంటలు):** తెలంగాణకు భారాస అధ్యక్షుడు కేసీఆర్ చేసిన ద్రోహానికి వెయ్యి గజాల లోతులో పాతిపెట్టాలని మంత్రులు జూపల్లి కృష్ణారావు,ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పిలుపునిచ్చారు. కరీంనగర్ పర్యటన సందర్భంగా ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు మండిపడ్డారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్లే రాష్ట్రంలో కరవు వచ్చిందని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ కెసిఆర్ తెచ్చిన కరువు అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ పేరుతో రూ. వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. చేనేత కార్మికులకు తీవ్ర ద్రోహం చేసిందే కేసీఆర్ అని, మంత్రి పొన్నం ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షోభ పరిస్థితులను సృష్టించిందే భారాస ప్రభుత్వమని అన్నారు. సిరిసిల్ల జిల్లా చేనేత కార్మికులను ఇంటికి భోజనానికి పిలిపించి చెప్పిన ఒక్క మాటైనా అమలు చేయలేదని విమర్శించారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ డిజైన్ మార్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. వరద కాల్వలు ఎండిపోవడానికి అప్పటి భారాస ప్రభుత్వమే కారణమని, నిపుణుల అభిప్రాయం మేరకే ప్రాజెక్టులపై ముందు కెళ్తామని అన్నారు. కృష్ణా జలాలను ఏపీ సీఎం జగన్ తీసుకుపోతుంటే మిగతా 3లో..

## రాజ్యసభ ఎన్నికపై కోర్టులో సింఘ్వీ ఛాలెంజ్

**సిమ్లా, ఏప్రిల్ 6 (ప్రజా మంటలు):** ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఓడిపోవడంపై కాంగ్రెస్ అభ్యర్థి, సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింగ్వీ కోర్టును ఆశ్రయించారు. రాజ్యసభ ఎన్నికల్లో తన ప్రత్యర్థికి సరైన బలం లేదని, అయినా గెలిచారని హిమాచల్ ప్రదేశ్ హైకోర్టులో ఛాలెంజ్ చేశారు. రాజ్యసభ ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులకు ఓకే సంఖ్యలో ఓట్లు వస్తే లాటరీ ద్వారా డ్రా తీయడం కరెక్ట్ కాదని అభిప్రాయ పడ్డారు. ఇద్దరికీ సమానంగా ఓట్లు వస్తే లాటరీ ద్వారా తీయడం సరికాదని సింగ్వీ అంటున్నారు. ఇలా అభ్యర్థి విజయాన్ని ఖరారు చేయాలని చట్టంలో లేదని వివరించారు. ఆ నియమాన్ని తాను కోర్టులో సవాల్ చేశానని పేర్కొన్నారు.




## బిఆర్ఎస్‌ను తొక్కినట్లే.. బిజెపిని తొక్కుతాం

- నమో అంటే..నమ్మించి మోసం చేయడం
- ఇచ్చిన హామీలు అమలు చేయని మోడీకి ఓటెందుకు
- మద్దతు ధరలు ఇవ్వనందుకా...రైతులను కాల్చి చంపినందుకా ?
- ఉద్యోగాల పేరుతో మోసం చేసినందుకా..
- ఎందుకు బిజెపికి ఓటేయాలో ప్రజలు ఆలోచించాలి
- కెసిఆర్ ఇష్టం వచ్చినట్లే మాట్లాడితే చర్లపల్లిలో చిప్పకూడు ఖాయం
- తుక్కుగూడ సభలో ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్

2లో..

## ప్రజా నాడి




## దేశ ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్వ

- 370 సీట్ల లక్ష్యం కోసం విపక్షాలకు బెదరింపులు
- రాజ్యాంగాన్ని మార్చేందుకు మోడీ కుట్రలు
- జైపూర్ ఎన్నికల ప్రచారంలో సోనియా విమర్శలు

**జైపూర్, ఏప్రిల్ 6 (ప్రజా మంటలు):** దేశ గౌరవం, ప్రజాస్వామ్యానికి మోదీ తూట్లు పొడుస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ నిప్పులు చెరిగారు. లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా 370 సీట్లు గెలుచుకునేందుకు బీజేపీలో చేరాల్సిందిగా విపక్ష నేతలను బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశం గట్టి గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాన్‌లోని జైపూర్‌లో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో సోనియాగాంధీ మిగతా 2లో..




## హుజూరాబాద్‌లో విషాద ఘటన టిప్పర్ బోల్తాపడి ముగ్గురు దుర్మరణం

2లో..



మొదటి పేజీ తరువాయి

# పదేళ్ళ మోడీ పాలనలో పేదలు మరింత పేదలు




అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడలోనే గ్యారంటీ కార్డు విడుదల చేశాను. రూ.500 సిలిండర్, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మి, గ్యారంటీలు ఇచ్చాం. వాటిని అమలు చేస్తున్నాం. ఈ సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఇప్పటికే 25 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేశాం. మరో 50 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం. ప్రజల హృదయాల నుంచి పుట్టిందే మా గ్యారంటీల పత్రం. జాతీయ మేనిఫెస్టోలో 5 గ్యారంటీలు ఉన్నాయి. విద్యావంతులైన యువకులకు సంవత్సరం శిక్షణతోపాటు నెలకు రూ.8,500 ఇస్తాం. మహిళా న్యాయం ద్వారా మహిళలకు ఏటా రూ.లక్ష ఇస్తాం. వాటిని నేరుగా బ్యాంకులోనే జమ చేస్తాం. ఇది ఓ విప్లవాత్మక పథకం. ఇకపై దేశంలో ఏ కుటుంబానికి ఏటా రూ.లక్ష ఆదాయం కంటే తక్కువ ఉండదని అన్నారు. మోదీ ప్రభుత్వం ధనవంతులకే రూ.16 లక్షల కోట్లు రుణమాఫీ చేసింది. రైతుకు ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు. స్వామినాథన్ సిఫార్సులను అనుసరించి పంటలకు మద్దతు ధర ఇస్తాం. జాతీయస్థాయిలో కనీస వేతనం రూ.400కి పెంచుతాం. ఉపాధి హామీ కూలీలకు వేతనం పెంచుతాం. దేశంలో 50శాతం జనాభా బీసీలుండగా... 8శాతం ఎస్టీలు, 15శాతం మంది మైనార్టీలు ఉన్నారు. మొత్తంగా 90శాతం పేదలే ఉన్నారు. దేశంలో ఏ సంస్థలో చూసినా ఈ 90శాతం మంది కనిపించరు. దేశంలోని 90 మంది ఐఏఎస్ అధికారులు ఉంటే ముగ్గురే బీసీలు. జనాభాలో ఓబీసీలు 50శాతం.. ఐఏఎస్‌ల్లో ఓబీసీల వాటా 3 శాతం మాత్రమే అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ అన్నివర్గాలకు న్యాయం చేస్తుందని, ఇదే పార్టీ అభిమతమని చెప్పారు. మోదీ వద్ద ధనం, సీబీఐ, ఈడీ ఉంటే.. కాంగ్రెస్ వద్ద ప్రేమ, స్వచ్ఛత ఉన్నాయన్నారు. గత సీఎం కెసిఆర్ ఎలా పనిచేశారో మీ అందరికీ తెలుసు. వేల ఫోన్లు ట్యాప్ చేయించారు. రెవెన్యూ, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను దుర్వినియోగం చేశారు. ట్యాపింగ్ ఆధారాలు దొరక్కుండా నదుల్లో పడేశారు. బెదిరించి, భయపెట్టి బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారు. ఇక్కడ మాజీ సీఎం చేసిందే.. కేంద్రంలో మోదీ చేస్తున్నారు. మోదీ వచ్చే ముందు ఈడీ వస్తుంది. దేశంలోనే భాజపా అతిపెద్ద వాషింగ్ మెషీన్‌గా మారింది. దేశంలోని అవినీతిపరులంతా మోదీ ముందే నిల్చొన్నారు. ఎన్నికల సంఘంలోనూ మోదీ మనుషులున్నారు. ఎలక్టోరల్ బాండ్ల జాబితా చూస్తే ఏం జరిగిందో మీకే అర్థమవుతోందని అన్నారు. ఈ సభకు భారీగా జనం హాజరయ్యారు. తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ జనజాతర సభ నిర్వహించింది. కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, ఉత్తమ్, శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం, సీనియర్ నేతలు విహెచ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను తొక్కినట్లే..బిజెపిని తొక్కుతాం



హైదరాబాద్, ఏప్రిల్ 06 (ప్రజా మంటలు) : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. కార్యకర్తల చెమట చిందించడం వల్ల తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని గుర్తుచేశారు. బిఆర్ఎస్‌ను తొక్కినట్లే బిజెపిని కూడా తొక్కాలన్నారు. పదేళ్లుగా ప్రధాని పదవిలో ఉన్న మోడీ..మరోమారు ఎందుకు ప్రధాని కావాలని అడిగారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వనందుకా..రైతులపై కాల్పులు జరిపినందుకా అంటూ విమర్శలు గుప్పించారు. తుక్కుగూడలో జరిగిన జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గోదావరి, కృష్ణా నది పోటెత్తి సునామీ సృష్టిస్తే ఎలా ఉంటుందో తుక్కుగుడ అలా కనిపిస్తోందని కార్యకర్తలను రేవంత్ రెడ్డి ఉత్తేజ పరిచారు. తమపై గుజరాత్ ఆధిపత్యం నడవదని తేల్చిచెప్పారు.ఉద్యోగాల పేరుతో బీజేపీ మోసం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రైతులను చంపినందుకు బీజేపీకి ఓటేయాలా? మతాల మధ్య చిచ్చు పెట్టినందుకు వేయాలా..? అని రేవంత్ అడిగారు. ఉత్తర, దక్షిణ భారత దేశాల మధ్య చిచ్చు పెట్టి మరోసారి అధికారంలోకి వద్దామని మోదీ చూస్తున్నారని ఆరోపించారు. హైదారాబాద్‌లో వరదలు వస్తే ప్రధాని మోదీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. మోదీకి తెలంగాణ అంటే చిన్న చూపు అని వివరించారు. నమో అంటే కొత్త అర్థం చెప్పారు. నమ్మితే మోసం పోవడం ఖాయం అన్నారు. బీజేపీని బొంద పెట్టే వరకు నిద్రపోవద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఎలా ఓడించారో.. బీజేపీని అలాగే ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని.. జూన్ 9న ఢిల్లీలో మువ్వన్నెల జెండా ఎగరాలని అన్నారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని.. వారి కష్టం వల్లే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని పేర్కొన్నారు. 'కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో వందేళ్ల విధ్వంసం సృష్టించారు. వారు ఏం మాట్లాడినా చూస్తూ ఊరుకుంటాం అని కేసీఆర్ అనుకుంటున్నారు. అలా ఊరుకోవడానికి నేను జానారెడ్డిని కాదు.. రేవంత్ రెడ్డిని. ఎలా పడితే అలా మాట్లాడితే కేసీఆర్ ను జైల్లో పెడతాం. ఆయనకు చెర్లపల్లి జైలులో చిప్పకూడు తినిపించడం ఖాయం. నువ్వు పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టివ్వలేదు. నేను మాత్రం నీకు తప్పకుండా చెర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తా. ఆయన కాలు విరిగింది. కూతురు జైలుకెళ్లారని జాలి చూపించాం అన్నారు. బిడ్డ, కొడుకు, అల్లుడు, ఆయన అందరూ కలిసి ఉండేలా ఇల్లు కట్టిస్తానని అన్నారు. ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోనని కేసీఆర్‌కు రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. కరీంనగర్ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి భాష ఇలాగే ఉంటుందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తలచుకుంటే కేసీఆర్ బయట తిరగలేరని తీవ్రంగా హెచ్చరించారు. కేసీఆర్‌కి కష్టం వచ్చిందని మానవత్వంతో మౌనంగా ఉన్నామన్నారు. ఢిల్లీ నుంచి రాష్ట్రానికి నిధులు కావాలంటే రాష్ట్రంలో 14 మంది ఎంపీలను గెలిపించాలి.' అని రేవంత్ పేర్కొన్నారు. తమ పాలన నచ్చితే పార్లమెంట్ ఎన్నికల్లో 14 ఎంపీ స్థానాల్లో గెలిపించాలని కోరారు. తమ పాలన నచ్చకపోతే ఆలోచించాలని చెప్పారు. రాహుల్ గాంధీని దేశానికి ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. గంట గంటకు డ్రెస్ మార్చి, చెప్పిన అబద్ధం చెప్పకుండా ఉండే మోదీ ప్రధాని కావాలా అని ప్రశ్నించారు. రానున్నవి ఎన్నికలు కావు పోరాటమని చెప్పారు. మోదీ కుటుంబానికి, గాంధీ కుటుంబానికి జరుగుతున్న పోరాటం ఇదని అన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ, ఎలక్షన్ కమిషన్ మోదీ కుటుంబమని చెప్పారు. ప్రాణ త్యాగం చేసిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పదవి త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తమ కుటుంబమని చెప్పారు. రాహుల్ గాంధీతో తెలంగాణ కలిసి నడుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో భారాసను తుక్కుతుక్కు గా ఎలా ఓడించామో.. కేంద్రంలో భాజపానూ అలాగే ఓడించాలన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలని కోరారు. గుజరాత్ మోడల్‌పై 'వైబ్రెంట్ తెలంగాణ' ఆధిపత్యం చూపిస్తోంది. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదేళ్లలో మోదీ 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా.. కేవలం 7 లక్షల ఉద్యోగాలు ఇచ్చారు. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దిల్లీలో రైతులు 17 నెలలు పోరాడారు. ఈ క్రమంలో 750 మంది చనిపోయారు. బాధిత కుటుంబాలను మోదీ పరామర్శించలేదు. జాతీయ ఎన్నికల మ్యానిఫెస్టోను తెలంగాణ నుంచి రాహుల్ గాంధీ విడుదల చేయడం సంతోషంగా ఉందని సీఎం రేవంత్ అన్నారు. తుక్కుగూడ నుంచి జాతికి 5 గ్యారంటీలను అంకితం చేశారన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ జండా ఎగురబోతుందన్నారు.

# కాంగ్రెస్ వల్ల మాత్రమే అన్ని వర్గాలకు న్యాయం

## ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపాం - తుక్కుగూడ సభలో మంత్రులు భట్టి, కొండా సురేఖ




హైదరాబాద్,ఏప్రిల్6 (ప్రజా మంటలు) : కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత తమదని అన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ జనజాతర బహిరంగసభలో భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హామీ ఇస్తే తప్పకుండా అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన కొనసాగిస్తున్నామన్నారు. గతంలో తుక్కగూడలో తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీలను ప్రకటించామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మహిళలకు ఆర్టీ సీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం.. ఆర్థిక సంక్షోభం, విద్యుత్ సంక్షోభాన్ని మిగిల్చిందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. కేసీఆర్ నిర్వాకం వల్లే విద్యుత్, ఆర్థిక వ్యవస్థలను నిర్వీర్యం అయిందన్నారు. రాష్ట్రంలో ఇందరిమ్మ రాజ్యం ఏర్పడ్డాక ఈ రెండు వ్యవస్థలను గాడిలో పెట్టామన్నారు. రాహుల్? గాంధీ దిశా నిర్దేశరతో కాంగ్రెస్ హామీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. తుక్కుగూడ సభ నుంచి బీఆర్ఎస్‌ను తరిమి కొట్టాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. తుక్కుగూడ జనజాతర సభలో ఆమె హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖకు కేటీఆర్ నోటీసుల పంపిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. హీరోయిన్లను బ్లాక్‌మెయిల్ చేసినవ్ అని అన్నందుకే తనకు నోటీసులు పంపించావే.. కరీంనగర్ ప్రెస్ మీట్ కేసీఆర్ మాట్లాడిన మాటలపై ఏ కేసు పెట్టాలని మంత్రి ప్రశ్నించింది. ఆ సమయంలో కేటీఆర్ కూడా వేదికపైనే ఉన్నాడని చెప్పుకొచ్చారు. కుక్కల కొడుకుల్లారా అని ఎవరిని అన్నారని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. తెలంగాణ మహిళలను కేసీఆర్ అలా తిట్టారని.. అలాంటి కేసీఆర్ పై ఏ కేసు పెట్టాలని కేటీఆర్?ను ప్రశ్నించింది. కుక్కల కొడుకులు అని మాట్లాదినందుకు కేసీఆర్‌ను బహిరంగంగా ఉరితీసిన క్షమాపణ లేదని ఆమె అన్నారు. బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్న ఫ్రస్టేషన్ లో ఆ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని ఆమె తెలిపింది. ప్రజల నమ్మకం నమ్మకం కోల్పోయి ఈరోజు ప్రతిపక్షంలో కూర్చున్నారని, మేము ప్రజల సంక్షేమం కోసం అధికారంలో ఉన్నామన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారెంటీలు అమలు చేశామని ఆమె తెలిపారు. తొమ్మిదున్నర ఏళ్ల అహంకార పాలనకు చరమ గీతం పాడి ఇందిరమ్మ పాలన తెచ్చుకున్నామని మంత్రి వివరించారు.

# ఎన్నికలవిధులసంధర్బంగా ఎన్నికలవిధులు

## నిర్వర్తించే ఉద్యోగఉపాధ్యాయులు మస్యలు పరిష్కరించండి

జగిత్యాల ఏప్రిల్ 06 (ప్రజా మంటలు) : ప్రజాస్వామ్య పరిరక్షణలో ముఖ్యమైన ఎన్నికల విధులునిర్వహించే ఉపాధ్యాయులుతరచుగా ఎదుర్కొనేసమస్యలను పరిష్కరించాలని తెలంగాణ పి ఆర్ టి యు సంఘ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు వారు సమర్పించిన విజ్ఞాపత్రంలో?ధీర్ఘకాలీక వ్యాధులు ఉన్నవారిని, గర్భిణీ స్త్రీలను, పిల్ల తల్లులను వికలాంగులను ఎన్నికల విధులనుంది మినహాయించాలని కోరారు. ఎన్నికల సామాగ్రి సరఫరా చేసే కేంద్రానికి, పోలింగ్ కేంద్రానికి వెళ్ళడానికి సరియైన సౌకర్యవంతమైన బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఇందులో ?జిల్లా అధ్యక్షులు గాదె నర్సింగరావ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరుకుల శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ మోడల్ రాష్ట్ర ప్రతినిధి రాజు జాదవ్ సంతకాలు చేశారు.

# దేశ ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు

మాట్లాడుతూ, తనను తాను ఒక గొప్పవ్యక్తిగా మోదీ భావించుకుంటూ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. బీజేపీలో చేరాలని విపక్ష నేతలను బెదిరి స్తున్నారని, ఈరోజు దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఇదంతా నియంతృత్వమేనని, దానికి కలిసికట్టుగా గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ మాట్లాడుతూ, ఈసారి ఎన్నికలు ఎంతో నిర్ణయాత్మక ఎన్నికలని అన్నారు. రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు. రాజ్యాంగాన్ని బలహీనపరచడమే కేంద్ర ప్రభుత్వ విధానమని అన్నారు. రైతులకు కనీసమద్దతు ధర కల్పిస్తామని తొలిసారిగా మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఛత్తీస్‌గఢ్‌లో ప్రకటించారని, ఈ ఎన్నికలు అత్యంత కీలకమైన ఎన్నికలని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్, జార్ఖాండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌లను ఈడీ అరెస్టు చేయడాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రస్తావిస్తూ, కేంద్రంలోని బీజేపీ హయాంలో విపక్షాలు దాడులకు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రతి రాష్ట్రంలోనూ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పతాక స్థాయికి చేరుకున్నాయని, రైతులు, పేదల గోడు వినే నాథుడే లేడని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోకు 'న్యాయ్ పాత్ర' అనే పేరు పెట్టిందని, ఇది ఎంతమాత్రం ఎన్నికల తర్వాత మరిచిపోయే ప్రకటనల జాబితా ఎంత మాత్రం కాదని, న్యాయం కావాలని కోరుకుంటున్న దేశప్రజల వాణి అని అన్నారు.

# హుజూరాబాద్‌లో విషాద ఘటన

## టిప్పర్ బోల్తాపడి ముగ్గురు దుర్మరణం

కరీంనగర్, ఏప్రిల్ 06 (ప్రజా మంటలు) : హుజూరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. టిప్పర్ బోల్తాపడి అందులో ఉన్న మట్టి మీద పడడంతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యువతులు, ఒక యువకుడు మృతి చెందారు. ఈ సంఘటన హుజూరాబాద్‌లోని బోర్నపల్లిలో శుక్రవారం అర్ధరాత్రి దాటాక చోటుచేసుకుంది. సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామం నుంచి హుజూరాబాద్‌కు మట్టితో ట్రక్కు బయలుదేరింది. ఈ క్రమంలో బోర్నపల్లి మూలమలుపు వద్ద డ్రైవర్ బ్రేక్ వేయడంతో ట్రక్కు అదుపుతప్పింది. అదే సమయంలో బైక్‌పై వస్తున్న ముగ్గురు యువతీయువకులపై మట్టి పడింది. దీంతో వెంటనే వారిని హుజూరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విజయ్, సింధుజ ఇద్దరు మృతిచెందారు. వర్ష అనే యువతి చికిత్స పొందుతూ చనిపోయింది. మృతులు బోర్నపల్లికి చెందిన వారే. వారంతా పెద్దమ్మ బోనాల జాతరకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. మృతదేహాలను హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు.







# తెలంగాణలో వ్యవసాయం సంక్షోభం

**కెసిఆర్ ప్రజలకోసం ఎర్రటి ఎండలో వచ్చారు**


**సిఎం రేవంత్ మాత్రం ఐపిఎల్ మ్యాచ్‌లు చూశారు**

**మేడిగడ్డ నుంచి 200 క్యూసెక్కుల నీళ్లు వృథా**

**పిల్లర్లు కుంగాయంటూ బద్‌నామ్ చేస్తూ పోతున్నారు**

**ఎన్నికల హామీల అమలులో పూర్తి నిర్లక్ష్యం**

**రైతుదీక్షలో బిఆర్ఎస్ నేత కెటిఆర్ విమర్శలు**



రాజన్నసిరిసిల్ల, ఏప్రిల్ 06 (ప్రజా మంటలు) : తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో ఉందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఈ దుస్థితి ఊహించలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో రైతు దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రటి ఎండలో ప్రజల్లోకి తిరిగితే.. సీఎం రేవంత్ రెడ్డి ఐపీఎల్ మ్యాచులు అంటూ తిరుగుతున్నారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ప్రజలు మోసపోయారు. పాలిచ్చే బర్రెను పంపించి దున్నపోతును తెచ్చుకున్నామని ఆవేదన చెందుతున్నారు. రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలని అడిగితే ఎన్నికల కోడ్ ఉందని అంటున్నారు. చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ ఎన్నికల కమిషన్ కు లేఖ రాయాలి. మేము కూడా ఉత్తరం రాస్తాం. కరువు వస్తే మమ్మల్ని తిడుతారా.? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది 14 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. మేడిగడ్డ నుంచి 200 క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయి. మేడిగడ్డలో పిల్లర్లు కుంగితే రిపేర్ చేయకుండా కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారు.' అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

## షాడో అధ్యక్షుడిగా నేతలను శాసిస్తున్న రాహుల్

## రాహుల్ సూచనలతోనే రానున్న ఎన్నికలపై వ్యూహం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (ప్రజా మంటలు):** కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా.. పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. రాహుల్ స్థానంలో రాగలిగిన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. రాహుల్ పార్లమెంట్ ఎన్నికల పోరులో విజయం సాధించేందుకు ఎలా కష్టపడతారన్నదే ముఖ్యం. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నాచెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన సత్తానిరూపించుకోవాల్సి ఉన్నది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కడా పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగు అయితే ప్రాంతీయ పార్టీలను బలిచక్రవర్తిలా తొక్కేయాలని మోదీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్ధతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమడే అవకాశం ఉంది. బలమైన ప్రతిపక్షం లేకుంటే నిరంకుశ విధానాలు అవలంబించేలా ప్రభుత్వ విధానాలు ఉంటాయి. అది దేశానికి క్షేమకరం కాదు. కాంగ్రెస్ పునరుద్ధరణ కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు.

ప్రత్యర్థి చేతుల్లో ఓడిపోడం కంటే శాయశక్తులా పోరాడి కనీసం జీవించేందుకు ప్రయత్నించక తప్పనిసరి పరిస్థితిలో కాంగ్రెస్ ఉన్నది. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. అయినా ఆయన భారత్ జోడో యాత్ర తరవాత పరిస్థితి మారుతోంది. క్రమంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో కూడా ఆదరణ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్ఠానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. తెలంగాణలో ఇప్పుడు పిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్‌కు కూడా ఆ బాధ తప్పడం లేదు. కాంగ్రెస్‌లో అసమ్మతి నడిపడం ద్వారా నేతగా బలపడాలన్నదే కొందరి లక్ష్యంగా ఉంటుంది. తాజా పరిణామాలతో పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచనలో రాహుల్ ఉన్నట్లుగా ఉంది. దాని గురించి ఆ పార్టీ నాయకులు ఆలోచించాల్సి ఉన్నది. ఇందుకు అవసరమైన విశ్వసనీయమైన సమిష్టి నాయకత్వ బృందం ఏర్పర్చుకోవాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

## ఓటు హక్కు అవగాహనకై పిడిశెట్టి రాజు సైకిల్ యాత్ర



**జగిత్యాల ఏప్రిల్ 06,(ప్రజా మంటలు):** ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటినుండి జిల్లాలో అన్నీ గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్ అవగాహనపై సైకిల్ యాత్ర చేస్తున్న సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన సామజిక కార్యకర్త మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు గత వారం రోజులుగా చేస్తున్న సైకిల్ యాత్ర శనివారం రోజు జగిత్యాల జిల్లా కేంద్రానికి చేరుకోగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ సంఘీభావం తెలిపారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ నిష్పక్షపాతంగా, స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగిం చుకొని సత్తాచాటాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని దాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంద న్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పోలింగ్ రోజు ఎక్కడికి వెళ్లకుండా ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. ఓటు ద్వారా చైతన్యం వస్తుందన్నారు. బాధ్యత ఓటు హక్కును వినియోగించి దేశాన్ని మార్చవచ్చు అని అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర స్థాయి పోలింగ్ నమోదులో రెండవ స్థానం రావడం శుభపరిణామం అన్నారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో మొదటి స్థానం కోసం ప్రయత్నించాలని అన్నారు. గత పదేళ్ళుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న రాజును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి నారాయణ, బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షుడు తిరుపురం రాంచందర్ ప్రత్యేకంగా అభినందించారు.

## కెసిఆర్ చేసిన ద్రోహానికి బొందంపెట్టాల్సిందే

కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. ఆయన పాలనలోనే కృష్ణా జలాలను అక్రమంగా ఏపీకి తరలించారని ఆరోపించారు. రూ.90 వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రాజెక్టు కట్టలేకపోయావు. కేసీఆర్ చేసిన దోపిడీకి వేరే దేశాల్లో ఉరిశిక్ష వేస్తారు. ఉన్న నీటిని రైతులకు ఏవిధంగా ఉపయోగించాలో వారం వారం సమీక్షిస్తున్నాం. వారి ఇబ్బందులను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. 26 మంది భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కేసీఆర్ పొగరు వల్లే భారాసకు అతి తక్కువ సీట్లు వచ్చాయని విమర్శించారు. ఆయన మాటలను ప్రజలు ఇంకా నమ్మే పరిస్థితి లేదన్నారు.

## మేము ప్రతిష్ఠాత్మక రామమందిరం నిర్మించాం




ప్రతిష్ఠాత్మకమైన రామమందిర నిర్మాణాన్ని తాము నిర్మించామన్నారు. ఈ నిర్మాణంతో మీరందరూ ఆనందంగా ఉన్నారా లేదా అని ప్రజలను అడిగారు ప్రధాని మోదీ. కానీ కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. నిర్మాణం పక్కన పెడితే ప్రాణప్రతిష్ఠ రోజు హాజరుకాలేదన్నారు. ఈ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ వల్ల మీ మనసుకు శాంతి చేకూరిందా లేదా అని అడిగారు. కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు హాజరైతే వారిని దూరం పెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇది శాంతి చూకూరుస్తుందా అని ప్రశ్నించారు. దేశంలో శ్రీరామ చంద్ర ప్రభువును అనాదిగా పూజిస్తూ వస్తున్నామని, ఎవరైనా ఇతరులు పలకరిస్తే కూడా రాం రాం అని వినయంగా సమాధానం ఇస్తామని చెప్పుకొచ్చారు. అలాంటిది కాంగ్రెస్ రామ మందిర నిర్మాణంలో భాగస్వామ్యం కాకపోవడంపై చురకలు అంటించారు. అలాగే కాంగ్రెస్ వల్ల అభివృద్ధి మొత్తం వెనుకకు వెళ్లిపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నడూ పేదల, అట్టడుగువర్గాల శ్రేయస్సు గురించి.. యువకుల గురించి ఆలోచించలేదన్నారు. 100 ఏళ్ల భారతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ఈ ప్రధాని పదవిని పౌరులు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు.

# ఖమ్మంలో తేలని అభ్యర్థి

## కాంగ్రెస్ సీటు కోం నేతల్లో పోటీ

## లెఫ్ట్ పార్టీలకు సీటు ఇచ్చే అవకాశం సున్నా

**ఖమ్మం, ఏప్రిల్ 6 (ప్రజా మంటలు):** ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది తేలలేదు. అలాగే లెఫ్ట్ పార్టీలకు కూడా పొత్తులో ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధంగా లేదు. దీంతో ఇక్కడ పోటీ రసకందాయంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లా ఈ ఎన్నికల్లో పొత్తులు ఉంటాయా? ఉండవా అన్న చర్చ సాగుతోంది. పొత్తులు ఉంటాయిన అనుకుంటున్నా సిపిఎం మాత్రం ఒంటిరి పోరు చేస్తోంది. తెలంగాణలో వామపక్షాల పరిస్థితి ముందుగొయ్యి.. వెనక్కొస్తే నుయ్యి అన్నట్లు తయారైంది. వామపక్షాలకు ఒంటిరిగా పోటీ చేస్తే సీట్లు దక్కవని తేలిపోయింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల వేళ ఏం చేయాలో తెలియక గందరగోళానికి గురవుతున్నాయి వామపక్షాలు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నా.. వామపక్షాల్లో క్లారిటీ కరువైంది. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటాయా? లేక విడిగా పోటీ చేస్తాయా అనే దానిపై ఇంతవరకూ స్పష్టత రాలేదు. అయితే ఖమ్మం జిల్లాలో వామపక్ష పార్టీలకు కొంతమేర బలముంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ.. కాంగ్రెస్ పొత్తుపెట్టుకొన్నాయి. కొత్తగూడెం నుంచి కూనం నేని సాంబశివరావు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో.. సీపీఐ కాంగ్రెస్‌తో సంబంధాలు కొనసాగిస్తూనే ఉంది. అటు సీపీఎం మాత్రం ఒంటరిగా పోటీ చేసి డిపాజిట్లు గల్లంతైంది. అప్పటినుంచి తటస్థంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులో పోటీ చేయాలని భావిస్తుంది. ఇప్పటికే ఆపార్టీ నేత సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. అటు ఇండియా కూటమి.. ఇటు రాష్ట్రంలో పొత్తులో భాగంకావడంతో సీపీఐ మాత్రం 5 ఎంపీ సీట్లు ప్రతిపాదన పెట్టింది. సీపీఐ అభ్యర్థనకు కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. ఇప్పటికే 17 లోక్‌సభ స్థానాల్లో 14 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం అభ్యర్థి ఎంపికలో తీవ్ర పోటీ ఉండటంతో పక్కనపెట్టింది. అదే ఖమ్మం సీటుపై వామపక్షాలు గంపెడు ఆశలు పెట్టుకున్నాయి. కాంగ్రెస్ ప్రతిపాదనలు పెట్టి రోజులు గుడుస్తున్నా.. కాంగ్రెస్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. కలిసొచ్చే పార్టీలతో ముందుకెళ్తామని చెబుతున్నప్పటికీ.. వామ పక్షాలకు సీట్లు ఇచ్చే ఆలోచన మాత్రం చేయడం లేదు. గతంలో ఖమ్మం నుంచి సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎంపీగా ఎన్నికయ్యారు. ఆతర్వాత పొత్తులో వివిధ పార్టీలకు మద్దతు తెలుపుతూ వస్తున్నారు. గతంతో పోలిస్తే ఉనికిని కోల్పోతున్నారు. అందుకే ఇతర పార్టీలు వామ పక్షాలకు సీట్లు ఇచ్చే విషయంలో ఆలోచిస్తున్నాయి. అయితే అటు సీపీఐ, ఇటు సీపీఎంకు చెందిన ఇద్దరు కార్యదర్శులు ఖమ్మం జిల్లాకు చెందిన వారే కావడం.. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత, కార్యాచరణపై స్తబ్దుగా ఉండడం కేడర్‌ని అయోమయానికి గురిచేస్తుంది.



## న్యూరోసర్జరీలో మైలురాయిని సాధించిన యశోద హాస్పిటల్ : విజయవంతమైన బ్రెయిన్ ట్యూమర్ రిసెక్షన్



**సికింద్రాబాద్ ఏప్రిల్ 06 (ప్రజా మంటలు) :** ఒక సంచలనాత్మక శస్త్ర చికిత్సలో, సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో డాక్టర్. కె.ఎస్. కిరణ్ మరియు అతని బృందం మెదడులోని కణితి విచ్ఛేదనను విజయవంతంగా అమలు చేశారు. ధర్మపురి నివాసి, అభినయ (20)కి మెదడులో ఫోసా మెనింగియోమా సైనస్‌ను ఆక్రమించడంతో, అధిక-ప్రమాదకర ప్రక్రియను ఉపయోగిస్తూ, శస్త్రచికిత్స బృందం కణితిని సున్నితంగా తొలగించడానికి అత్యాధునిక ఇంట్రాఆపరేటివ్ నర్వ్ మానిటరింగ్ మరియు న్యూరోనావిగేషన్ టెక్నాలజీలను ఉపయోగించింది. సంభావ్య సమస్యలను తగ్గించడానికి సైనస్ దగ్గర అణువంత భాగాన్ని వ్యూహాత్మకంగా వదిలివేసారు. శస్త్రచికిత్స తర్వాత రోగి కోలుకోవడం ఆపరేషన్ యొక్క విజయానికి నిదర్శనంగా %ఐ%ఆక్టార్లు పేర్కొన్నారు. రోగి-కేంద్రీకృత సంరక్షణ పట్ల డాక్టర్ కిరణ్ తిరుగులేని నిబద్ధతను ఈ ఆపరేషన్ తెలియజేస్తుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని శస్త్ర చికిత్సల్లోకి చేర్చేందుకు అంకితభావం. యశోద హాస్పిటల్ ప్రతినిధి మాట్లాడుతూ, "ఈ శస్త్రచికిత్స అత్యాధునిక వైద్య సంరక్షణను అందించాలనే మా లక్ష్యాన్ని నొక్కి చెబుతుందని, డాక్టర్ కిరణ్ నైపుణ్యం మరియు అధునాతన శస్త్రచికిత్సా పద్ధతుల ఉపయోగం కొత్త ప్రమాణాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు.

# అమ్మానాన్నలు జన్మనిస్తారు

## గురువులు సంస్కారం, విద్యను నేర్పిస్తారు

## ఆడపిల్లలు దేంట్లో తక్కువ కాదు

## మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి



**భీవండి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** పిఈఎం హైస్కూల్ భీమండి వారి ఆధ్వర్యంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కి ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ.... అమ్మానాన్నలు జన్మనిస్తారు. గురువులు సంస్కారం విద్యను నేర్పిస్తారు ఆడపిల్లను తన కూతురుగా ఆదరించి విద్య నేర్పి వివేకం తన కూతురు లాగా నన్ను ఆదరించిన గురువులందరికీ నమస్కారం సమాజంలో ఆడపిల్లలను చిన్నచూపు చూస్తున్న ఈ తరుణంలో మనకు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని మనకు ఏ రంగంలో అయితే అవకాశాలు వస్తే ఆ అవకాశాల్లో దూసుకుపోవాలి అన్నిట్లో సగం ఉన్న మనం ప్రతి ఒక మహిళ ఇంట్లో కూర్చుని సమయం వృధా చేసుకోకూడదని ఆడపిల్ల చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నాం కుటుంబ పరిస్థితులు ఏమైనా మీకు ఏ అవకాశం వచ్చినా అది రాజకీయమైన ఉద్యోగమైన వ్యాపారమైన ఏ రంగమైన రాణించాలని అన్నారు. ఇప్పటివరకు మహిళలకు 33% రిజర్వేషన్ ఉండగా కృషి చేయాలని అన్నారు. మహిళల పట్ల వివక్ష చూపకుండా గురువులుగా మీరు కూడా మమ్ములను ప్రోత్సహించాలని అన్నారు.

# బలమైన విపక్షం కూడా అవసరమే!

ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా...ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా పోటీని ఇచ్చేలా కనపడడం లేదు. ఎందుకంటే నితీశ్ మళ్లీ ఎన్డీఎ గూటికి చేరగా, మమతా బెనర్జీ సైలెంట్‌గా ఉన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లారు. లా చెప్పుకుంటూ పోతే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఆకర్శణీయమైన మేనిఫెస్టోను ప్రకటించింది. దీనిపై ప్రజలు ఎలా స్పందిస్తారన్నది చూడాలి. అయితే ప్రధాన సమస్యలను చర్చించడంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కూడా విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహిం చలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీ ఆగడాలను అడ్డుకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిజానికి సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీ ఆడింది ఆటగా సాగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తాము మరింత బలపడ్డామని, 400 సీట్లు సునాయాసంగా గెలుస్తామన్న ధీమా మోడీకి ఏర్పడింది. దీంతో మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించవచ్చు. బిజెపి అగ్రనేతలకు, దానిని సమర్థిస్తున్న ఆర్ఎస్ఎస్ నేతలకు కూడా ఇదే ధీమా ఏర్పడింది. పెట్రోలియం ధరలు ఎడాపెడా పెంచడం ఇందుకు సంకేతం. అయితే మోదీ నుంచి ఇంకా ఎటువంటి కీలక నిర్ణయాలు వెలువడ నున్నాయా అని భయపడవలసి వస్తోంది. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. మోడీకి కూడా విపక్షాలు అంటే అలుసుగా మారింది. దేశం గురించి గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. ఈ క్రమంలో దేశంలో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిథ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది. అలాగే నిలదీ యకపోవడం వల్ల విపక్షాలు బలహీనంగా మారనున్నాయి.

# యుద్ధం యుద్ధం

యుద్ధం ఇదొక వినాశనం
ప్రపంచాన్ని అల్లకల్లోలం చేసే
హానికరమైన ఆలోచన!

రష్యా ఉక్రెయిన్ యుద్ధమైన!
పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధమైన!
కోల్పోయింది మాత్రం
ప్రపంచ యువతరమే!!

ఇదొక మానవ విధ్వంసం!
ఒక భవిష్యత్తు విచ్చిన్నం!
ఇదొక ఆక్రోధనకి! ఆవేదనకి! ఆక్రోశానికి!
బలైన ప్రపంచ భవితవ్యం!!

రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో
ధ్వంసం అయిపోయిన
నగరాలు ఒకవైపు!
పాలిస్తే నా ఇజ్రాయిల్ యుద్ధంలో
అగ్ని వృక్షాల మధ్య
దగ్ధమైన గాజా
మహానగరంమరొకవైపు!!


ఇది గాజా భవిష్యత్తు భావితరాన్ని
బొంద పెట్టింది!
తల్లులు పిల్లలు మహిళలు వృద్ధులు
యుద్ధ మారణకాండలో
మసైపోయారు!
మత నిర్మాణంలో మానవత్వం
మసైపోయింది!!

నీచ రాజకీయ మూడోత్వంలో
ఊపిరివదులుతున్న! ఉక్రెయిన్ వాసులు!!

ఈ యుద్ధాలుసృష్టించే
ఆశాంతి మనకొద్దు!
ఈ యుద్ధాలు మనకొద్దు!!

శాంతితో సహనంతో కూడిన
ప్రజా సంబంధాలు మనకు కావాలి!
ప్రపంచ దేశాల మధ్య శాంతి కావాలి

# రాజయ్య చిత్రాలు.. సజీవ రూపాలు



**ఏప్రిల్ 7...కాపు రాజయ్య జయంతి**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

కాపు రాజయ్య. ఈ పేరు తెలియని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. కాపు రాజయ్య ( ఏప్రిల్ 7, 1925 %--% ఆగష్టు 20, 2012) తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు. గ్రామీణ నేపథ్యం గల చిత్రాలకు ఆయన పెట్టింది పేరు. ఈయన చిత్రపటాలు ప్రపంచం లోని పలు దేశాలలో ప్రదర్శింప బడడం తెలుగు వారికి గర్వకారణం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఊరూరా వీధి వీధిన, వాడవాడలా ప్రదర్శితాలై, ఉద్యమ కారుల తో మమేకమైన తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక రూపాలు అయిన బోనాలు, బతుకమ్మలు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగి పాలనా పగ్గాలు తెరాస చేపట్టాక, అధికారిక పండుగలుగా ప్రకటింప బడటం అందరికి తెలిసిందే. అయితే రాజయ్య ఆయా సాంస్కృతిక వారసత్వ ప్రతీకలను కళా రూపాలుగా దశాబ్దాల క్రితమే కాన్వాసుపై చిత్రీకరించి గ్రామీణ సంస్కృతి ప్రాధాన్యత చాటి చెప్పారు.

దైవదత్తమైన ఆయన కుంచెతో ఏ గీత గీసినా, ఆ కుంచె వాటికి ప్రాణం పోసేది. అందుకే ఆయన చిత్రాలు జీవం పోసుకుని కళ్లముందు సజీవంగా కదలాడుతున్నట్లు కనిపిస్తాయి. గ్రామీణ జీవితాలను నిశితంగా పరిశీలించి, సృజనాత్మకత ఉట్టి పడేలా ఆయన వేసిన చిత్రాలు సహజత్వానికి ప్రతిబింబాలు. నిజానికి ఆ చిత్రాలు సామాన్యమైన జనజీవనం తో ముడివడి ఉన్నవే.

చీరలపై కనిపించే కోలాటం వంటి బొమ్మలు, కూడా వసంత కేళి, రాధాకృష్ణుల చిత్రం, 'పొలం పనులు' సోది చెప్పే మహిళ, పాలమ్మో పాలు అంటూ వీధుల్లోకి వెళ్ళే గొల్లభామల చిత్రాలు, వడ్డెర మహిళ, ఎల్లమ్మ జోగి ఒక్కొక్కటి రాజయ్య మునివేళ్లతో అలవోకగా చిత్రీకరించిన ఒక కళా ఖండమే. తెలంగాణ పల్లె సీమలకు సంబంధించి జానపదుల జీవితాలతో పెనవేసుకున్న సహజ దృశ్యాలను చిత్రించిన కళాకారులు మరొకరు లేరనేది నూటికి నూరుపాళ్లు నిజం.

కాపు రాజయ్య మెదక్ జిల్లా సిద్ధిపేటలో 1925 ఏప్రిల్ 7వ తేదీన జన్మించారు. హైదరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన చిత్రకళలో డిప్లమా పొందారు. డ్రాయింగ్‌లో మద్రాసు ప్రభుత్వ డిప్లమా కూడా పొందారు. 1963 లో తాను స్థాపించిన లలితకళా సమితి / అకాడమీ ద్వారా ఆయన చెకోస్లోవికియా, హంగేరి, రుమేనియా, బల్గేరియా దేశాల్లో ప్రదర్శనలు పెట్టారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన కళారంగంలో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. చిన్న వయస్సు లోనే తండ్రి మరణించడంతో ఆయన తీవ్రమైన ఇబ్బందుల పాలయ్యారు. కాపు రాజయ్య కుటుంబాన్ని తండ్రి మిత్రుడు మార్క చంద్రయ్య ఆదుకున్నారు. చిత్రకళలో కాపు రాజయ్యకు కుబేరుడు అనే ఉపాధ్యాయుని ప్రోత్సహించారు. ఉన్నత పాఠశాల లో చదువు తున్నపుడు ఆయన మొదటి చిత్ర ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా ఆయన తన కుంచెతో చిత్రాలకు ప్రాణప్రతిష్ట చేశారు. తెలుగు చిత్ర కళకు అంతర్జాతీయ కీర్తిని ఆర్జించి పెట్ట గలిగారు.

రాజయ్య తొలి చిత్రాలు సంప్రదాయబద్ధమైన, కాలపరీక్షకు నిలిచిన ప్రాచ్య విధానంలో, అంటే వాష్ పద్ధతిలో చిత్రాలు వేశారు. ఆ తర్వాత నకాషీ చిత్రకారుల అద్భుతమైన టెక్నిక్ ఆయను ముగ్ధుడ్ని చేసింది. దాంతో టెంపరా రంగుల వాడకాన్ని ప్రారంభించారు. నకాషీ చిత్రకారులంటే ఆయనకు ఎనలేని అభిమానం. ఇరవై ఏళ్ల పాటు 1950 నుంచి 1970 వరకు ఆయన టెంపరా చిత్రాలు వేశారు. రాజయ్యను 50కి పైగా అవార్డులు వరించాయి.

రాష్ట్రప్రభుత్వం ఆయనను 1966లో రజత పత్రంతో, 1969లో తామ్ర పత్రంతో సత్కరించింది. 1975లో ఆయనకు చిత్ర కళాప్రపూర్ణ సత్కారం లభించింది. సీనియర్ ఫెలోషిప్ (1988 లో భారతదేశ ప్రభుత్వం చే), 1992లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి చిత్రలేఖనంలో విశిష్ట పురస్కారం లభించింది. రాజయ్య 1993లో కళా ప్రవీణ, 1997లో కళా విభూషణ్, 2000లో హంస, 2007లో లలిత కళారత్న అవార్డు అందుకున్నారు. విదేశాల్లో సైతం ఆయన చిత్రాల ప్రదర్శనలు జరిగాయి. రాజయ్య చిత్రాలు పార్లమెంటు హౌస్, న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్, సాలార్‌జంగ్ మ్యూజియం, ఆంధ్రప్రదేశ్ లలితా కళా అకాడమీల్లో ప్రదర్శనకు ఉంచారు.

గ్రామీణ పేదల జీవన వైవిధ్య భరితమైన అశేష అజరామర చిత్రాలకు ప్రాణం పోసి, తెలుగు వారి ప్రాచీన కళా రూపాల ను దిగంతాలకు పరిచయం చేసి తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన కాపు రాజయ్య 20 ఆగష్టు 2012 ఆగస్టు 20న 87వ ఏట తనువు చాలించి శాశ్వత చిత్తరువుగా జన హృదయాలలో నిలిచి పోయారు.




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ బ్రౌజర్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

# మొక్కల విలువ"బిలి



అనగనగా ఒక చిన్న పల్లెటూరు. ఆ పల్లెటూరులో లహరి, సంయుక్త అనే ఇద్దరు స్నేహితులు ఉండేవారు. సంయుక్త వాళ్ళ అమ్మానాన్నల పేర్లు సురేష్ సుశీల. లహరి వాళ్ళ అమ్మానాన్నల పేర్లు వరలక్ష్మి వంశీ. వీళ్ళ తల్లిదండ్రులు కూడా మంచి స్నేహితులే. వీళ్ళ నాన్నలు ఒకే ఆఫీస్ లో పనిచేసేవారు.

సంయుక్త లహరికి మొక్కలు అంటే ప్రాణం.లహరి, సంయుక్త వాళ్లకు ఉన్న కొద్దిపాటి స్థలంలో రోజు ఏదో ఒక మొక్క నాటేవారు. నాటిన మొక్కలను పెంచి పెద్ద చేసేవారు. మొక్కలను ప్రాణంలా చూసుకునేవారు. కొన్ని పూల మొక్కలు పండ్ల మొక్కలు నాటారు. ఆ పూల మొక్కలు పండ్ల మొక్కలు పెద్దవై పూలు పూయడం, పండ్లు కాయడం మొదలయ్యాయి. అలా కొన్ని చెట్లు కాస్త తోట గా మారాయి.వాళ్ల తల్లిదండ్రులు ఎందుకమ్మా సమయం వృధా చేసుకుంటారు వాటి వల్ల మనకు ఏమొస్తుంది అనేవారు. అయినా వాళ్ళు ప్రయత్నాన్ని ఆపలేదు. ఈ చెట్లు మనల్ని ఎప్పటికైనా రక్షిస్తాయి అనేవారు.

కొన్ని రోజుల తరువాత వీళ్ళ తల్లిదండ్రులు పనిచేసే ఆఫీస్ మూతపడింది. డబ్బులకు కష్టాలు మొదలయ్యాయి. అప్పులు చేయాల్సి వచ్చింది. వాళ్ల నాన్నలు ఒక దగ్గర కూర్చొని ఎలా అని బాధపడుతున్నారు. అప్పుడు లహరి మరియు సంయుక్త ఈ విషయం తెలుసుకొని వాళ్ల దగ్గరికి వెళ్లి "నాన్న మీరు బాధపడకండి మేము కొన్ని చెట్లను పెంచుతున్నాం వాటికి పూలు, పండ్లు చాలా ఉన్నాయి.

ఆ పూలను పండ్లను అమ్మి మనం సమస్యను తీర్చుకుందాం అని అనగానే వాళ్ల తల్లిదండ్రులు సంతోషపడి పూలు పండ్లు మార్కెట్లో అమ్మి వాళ్ల కష్టాలను తీర్చుకున్నారు. సంయుక్త లహరి లను వాళ్ల తల్లిదండ్రులు చాలా మెచ్చుకొని వాళ్లు కూడా మొక్కలను పెంచడం ప్రారంభించి,వాటి ద్వారా జీవనోపాధి పొందుతున్నారు...

నీతి:- "వృక్షో రక్షతి రక్షితః"

పుల్లగూర్ల సాయికృప,
ఏడో తరగతి,జి.ప.ఉ.పా.ఘనపురం,
తొగుట మండలం, సిద్దిపేట జిల్లా.

## కవులకు గమనిక

ప్రజా మంటలు

ఇవి ఎన్ని"కల" రోజులు.
కవులు సమాజాన్ని కదిలించాలి. అందుకే,
ప్రజలను చైతన్యవంతం చేసే కవితలను
ఆహ్వానిస్తున్నాం.
మీ కవితలు ఎన్నికల అంశానికే పరిమితమై
సామాజిక అంశాలాను స్పృశిస్తూ,
10-15 లైన్లకు మించకుండా
ఈ కింది ఈమైల్ కు పంపండి.
mantalukathalu@gmail.com
వీటిని ప్రతిరోజూ "ప్రజా మంటలు"
తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రచురిస్తాం.
-ఎడిటర్

# శనీశ్వర పూజతో అంతా శుభమే..

## ధర్మపురి క్షేత్రంలో విశేష శని పూజలు



**రామ కిష్టయ్య సంగనభట్ల**
**9440595494**

**ధర్మపురి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** "నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం ఛాయా మార్తాండ సంభూతం! తం నమామి శనైశ్చరమ్". భారతీయులు జ్యోతిషశాస్త్రం ప్రకారం 'శనీశ్వరుడు', నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు, కేతువులతో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్నగ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమిపై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, ఝడ, నిర్లిప్త వస్తువులు మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు భిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీశ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే 'శని' ఒక గ్రహదేవుడు. వారంలో ఏడవ వారం శనివారం. శనివారానికి అధిపతి శనేశ్వరుడు. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనయే క్రమతి, అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శనైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృద్రవాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి. సంఖ్యలలో 'ఎనిమిది' శనికి ప్రీతికర మయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూపబోతున్నాడో అని నిరూపించ డానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది.

దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమధర్మరాజుకు అన్న. యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శనిదేవుడు జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని, జన్మరాశి నుండి లగ్నశని, మూడు, ఏడు, పదవ స్థానాలపై శనిదేవుని ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు. హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమవాస్య రోజు శని జయంతి జరుపుకుంటారు. వారంలో ఒకరోజు అంటే శనివారం నాడు శనీశ్వరుడు శని గ్రహాన్ని పాలిస్తుంటాడు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. అంతే కాకుండా ఈయన శని గ్రహానికి రాజు. శనీశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు. కోవడానికి శని దేవున్ని ప్రసన్నం చేసుకోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి. బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసినప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముగ్ధ మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాలగణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసు కోలేక, పార్వతీ దేవి తనకుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని పురాణాలు తెలుపు తున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయనను పరిహాస మాడాడట ! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవమానించి నందుకు ఫలితంగా విక్రమాదిత్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టుకున్నాడు, చేయని దొంగతనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళ్ళు, చేతులు నరికివేయ బడ్డాడు. చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శనిదేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వ వైభవం ప్రాప్తింప చేసాడు.

హనుమంతుడు శని దేవుడి లోని ఓంకారాన్ని నాశనం చేసినప్పుడు ఆయన శరీరంపై మచ్చులు గాయాలు అయినాయి. ఆ నొప్పి పోయి, సున్నితంగా తయారవ డానికి, హనుమంతుడు ఇచ్చిన నూనె సాయపడింది. శని దశ దుష్ప్రభావాలతో బాధపడేవారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. నువ్వుల నూనెతో శనికి అభిషేకం చేయడం, శనిత్రయోదశి రోజున ఉపవాసం ఉండడం, రావిచెట్టుకి ప్రదక్షిణాలు చేసి ఆవనూనె తో దీపం పెట్టడం, నువ్వుల నూనెలో ముఖం చూసుకొని ఆ నూనెను దానం చేయడం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినపప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, నల్లని గొడుగు. మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగి పోతాయి. తాంత్రిక విద్యల ప్రభావం నుంచి రక్షణ కోసం హెరీమం లేదా యజ్ఞాన్ని జరిపించాలి. చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు. శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు. జీవితంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటోన్న సమయంలో సూర్య దేవుడి కుమారుడైన, శని దేవుడికి పూజ చేస్తే మంచి ఫలితాలుంటాయి. శనివారం ఉపవాసం ఉండి, శనీశ్వరుడి అనుగ్రహం పొందితే అదృష్టం కలిసి వస్తుంది. శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని "ఏలినాటి శని" లేదా "సాడే సాతి" అంటారు. అలాగే శని నాలుగవ ఇంట, ఎనిమిదవ యింట సంచరిస్తున్నప్పుడు కూడా చెడు ఫలితాలు ఇస్తాడు.

అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయకారిగా ఉంటుంది. ఉదాహరణకు ఏ పని లేకుండా, ఖాళీగా తిరుగుతున్న వ్యక్తికి, ఉద్యోగం వస్తే, అది బద్ధకస్తుడు అయిన వ్యక్తికి మొదట కష్టంగా తోచినా, అది మంచి భవిష్యత్తును ఇస్తుంది. కాబట్టి ఆ తర్వాత ఆ కష్టం యొక్క విలువ తెలుస్తుంది. మనం పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగుతుంది. మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకంగా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి. చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు. శనివారానికి స్థితి కారకుడైన శ్రీమన్నారాయణుడు అధిపతి, త్రయోదశికి అధిపతి కామదేవుడు. అంటే శివుడు. అలా శివకేశవుల క్రియలకు శని అధిపతి అయ్యాడు. అందుకే శనిత్రయోదశి శనికి ఇష్టమైన రోజు. త్రయోదశి తిథి శివుడికి ఎంతో ప్రీతికరమైనది. క్షీరసాగర మదనం జరిగి అమృతం ఉద్భవించిన తరువాత, హాలా హలాన్ని దిగమింగి తన కంఠంలో దాచుకొని లోకాలను కాపాడిన శివుడికి కృష్ణతలు చెప్పడానికి దేవతలందరూ ఆయన వద్దకు వెళ్ళినది ఈ త్రయోదశి తిథి నాడే అని పురాణాల ద్వారా తెలుస్తుంది. శని త్రయోదశి ప్రదోష సమయాన శివుడికి అభిషేకం చేయడం విశేషంగా లాభిస్తుంది. ఈ సమయంలో శివుడికి చేసే పూజలు అత్యంత ఫలితాలనిస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి. శని త్రయోదశి సందర్భంగా క్షేత్రస్థ శ్రీ రామ లింగేశ్వర ఆలయ ఆవరణ లో గల నవగ్రహ మంటపంలో పాలెపు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో శని దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తైలాభిషేక కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నారు.



జగిత్యాలలో ఇటీవల జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తండ్రి ప్రముఖ న్యాయవాది మాకునూరి హన్మంతరావు (89) మరనించగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పాల్గొన్న టెస్కాబ్ ఛైర్మన్ రవిందర్ రావ్, జగిత్యాల జడ్పి ఛైర్ పర్సన్ దావ వసంత

## గాంధీలో డయలసిస్ హబ్, కమాండ్ కంట్రోల్ సెంటర్ షురూ..



**సికింద్రాబాద్ ఏప్రిల్ 06 ( ప్రజామంటలు):** కిడ్నీ సమస్యలు కలిగిన బాధితులకు డయలసిస్ చేస్తున్న ఉత్తర తెలంగాణ లోని 22 కేంద్రాలతో అనుసంధానం చేస్తూ, గాంధీ ఆసుపత్రిలోని నెఫ్రాలజీ విభాగంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక హబ్, కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని శనివారం గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డా. రాజారావు ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్రీహరి, నెఫ్రాలజీ విభాగం హెచ్ఓడీ ప్రొఫెసర్ ఎడ్ల మంజూష తో కలసి వివిధ జిల్లాలోని డయలసిస్ కేంద్రాల ఇంచార్జీలు , రోగులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా 24 గంటల పాటు పర్యవేక్షణ ఉంటుందన్నారు.

### అంగన్వాడి కేంద్రంలో
## వార్షికోత్సవ వేడుకలు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజా మంటలు):** జగిత్యాల పట్టణంలోని కూసరి వాడ అంగన్వాడి కేంద్రంలో ఈసీసీఈ డే, ప్రీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ అర్బన్ సూపర్వైజర్ కవితా రాణి ఆధ్వర్యంలో నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ప్రీస్కూల్ పిల్లల నైపుణ్యాన్ని తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. ప్రీస్కూల్ పిల్లల ఎత్తు,బరువులను తూచి వారి ఆరోగ్యాన్ని అంచనా వేసే అసెస్మెంట్ కార్డుల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, వారికి అందజేశారు.ఈ సందర్భంగా చిన్నారుల ఆటపాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నీలవేణి, రజిని, మమత, భాగ్యలక్ష్మి, యతీశ్వరి, పి. భాగ్యలక్ష్మి, కళావతి, దయావతి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో మూడు రోజులు వర్షాలు?

భాగ్యనగరంలో వర్షం పడే అవకాశం లేదు



**హైదరాబాద్ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** వాతావరణశాఖ తెలంగాణ ప్రజలకు చల్లని వార్త మోసుకొచ్చింది. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో రేపు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలతో పాటు జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో ఎల్లుండి వర్షాలు పడతాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మూడు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. హైదరాబాద్ వాసులకు మాత్రం నిరాశే. భాగ్యనగరంలో మాత్రం వర్షం పడే అవకాశం లేదని పేర్కొంది. వచ్చే రెండు రోజుల్లో రాష్ట్రంలో వడగాల్పులు కూడా వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది. ఉష్ణోగ్రతలు రెండుమూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని కూడా పేర్కొంది. రాష్ట్రంలో గరిష్ఠంగా 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు ప్రజలు బయటకు రావొద్దని హెచ్చరించింది.



మెట్ పల్లి లో బిస్మిల్లా మజీద్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు, జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్ ఆధ్వర్యంలో మెట్పల్లి పట్టణ మైనార్టీ సోదరులకు ఏర్పాటు చెసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మైనార్టీలు, నాయకులు సోయల్, సలహా, షకీల్, షేక్ మహ్మద్, రైస్ అసీం, షకిల్, కలీం తదితర మైనార్టీలు పాల్గొన్నారు.

# మాదిగలపై ఇంత వివక్షనా?

**ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించకపోవడంపై ఎమ్మార్పీఎస్ నాయకుల ఆగ్రహం**

**కాంగ్రెస్ పార్టీకి మాదిగల ఓట్లతోనే బుద్ధి చెప్తాం**

**ఎంఎస్పి జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం**



**భీమదేవరపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** పీవీ స్వగ్రామం వంగరలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సమావేశం మాట్ల వెంకటస్వామి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెస్పీ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ%ౌా%. కాంగ్రెస్ పార్టీ మాదిగల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఒక మాదిగ ఎమ్మెల్యేకు కూడా మంత్రి పదవి ఇవ్వకుండా, మాదిగలను చిన్న చూపు చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం పార్లమెంట్ ఎన్నికల్లోనైనా అవకాశం ఇస్తారనుకుంటే మొండి చేయి చూపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి మాదిగల ఓట్లతోనే బుద్ధి చెప్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వసంత్ మాదిగ, ఎమ్మెస్పి మండల అధ్యక్షులు పారినందుల సురేష్, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నక్క సునీల్, హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ మం డల అధ్యక్షులు కొలువురు అశోక్, కనకం రాజ్ కుమా ర్,దిలీప్,అనిల్,రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవం

**చిగురుమామిడి ఏప్రిల్ 06 ( ప్రజా మంటలు):** చిగురుమామిడి మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డితో కలిసి బిజెపి మండల అధ్యక్షులు పైడిపేల్లి శ్రీనివాస్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీతో సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చిగురుమామిడి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు పెనుకుల సంపత్ ముఖ్య అతిథిగా వచ్చిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ రాంగోపాల్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. జెండా ఆవిష్కరణ అనంతరం పార్టీ కార్యాలయంలో టిఫిన్ బైటెక్ నిర్వహించడం జరిగింది. టిఫిన్ బైటక్ యొక్క ముఖ్య ఉద్దేశం మరియు భారతదేశంలో భారతీయ జనతా పార్టీ



యొక్క గొప్పతనం, గౌరవ నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాలన గురించి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు అందరికీ వారి ఉపన్యాసం ద్వారా వివరించడం జరిగింది. అలాగే ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఏవిధంగా మనం ఘన విజయం సాధించాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు కంది శంకర్, పెందోటా రఘునాథ్ చారి, పడాల శ్రీనివాస్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ బిజెపి నాయకులు విశ్వకర్మ యోజన మండల కన్వీనర్ గొల్లపల్లి సదాచారి, పీరాల రవీందర్, పెండ్యాల రాజేందర్, బూత్ అధ్యక్షులు ఆరేళ్ల శ్రీనివాస్, బొమ్మగాని మధుసూదన్, శ్యామకూర చంద్రశేఖర్, రాగుల రవీందర్, నిమ్మ రమాకాంత్, బుర్ర సతీష,వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుదీక్ష లో పాల్గొన్న హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల




**చిగురుమామిడి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** రాష్ట్రంలో పంటలు ఎండుతున్నా, రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదని, ఆరుగాలం శ్రమించిన కర్షకులను ఆదుకోవాలంటూ రైతు దీక్ష పేరుతో ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతులకు మద్దతుగా నిర్వహిస్తున్న రైతు దీక్షలో పాల్గొన్న సతీష్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అబద్దాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ రైతులను దగా చేస్తోందని మండిపడ్డారు. అన్నదాతల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని ధ్వజమెత్తారు. రాజకీయం చేయడం తప్ప, రైతులకు అండగా నిలబడటంలో రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. పంట నష్టపోయిన రైతులను పొలాల్లోకి అధికారులు గానీ, మంత్రులు గానీ చూసిన పాపాన పోలేదని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా రైతులు పండించిన ప్రతి పంటకు క్వింటాలుకు 500 రూపాయలు బొనస్ ఇవ్వాలనీ, ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఎకరానికి రూ.25,000 ఇవ్వాలనీ, రైతులకు సంబంధించిన 2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని, చనిపోయిన ప్రతీ రైతు కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రెషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ధాన్యం క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వాలి

**నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి**

**బీఆర్ఎస్ రైతు దీక్షలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**




**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర సాధకుడు ఉద్యమనాయకులు రైతుబాంధవుడు కెసిఆర్ హయాంలో దండగన్న వ్యవసాయాన్ని పండగల చేస్తే కాంగ్రెస్ హయాంలో కరెంటు లేదు, నీళ్లు లేవు. కన్నీళ్లే మిగిలాయి. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలి. చనిపోయిన రైతుల కుటుంబాలకు 20 లక్షలు పరిహారం చెల్లించాలి. రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి. 2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. కేసీఆర్ రైతులు దగ్గరికి వస్తున్నాడు కాబట్టి బీజేపీకి రైతులు ఇప్పుడు గుర్తొస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రైతులను ఆదుకోవాలి.

**వడ్ల కొనబోమని చెప్పింది బీజేపీ కాదా?**

కాంగ్రెస్‌కు అధికారంలోకి వచ్చాక రైతుబంధు పడలేదంటే చెప్పుతో కొట్టమన్నడు ఒక మంత్రి,కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండుడు లేదు. కాంగ్రెస్ వచ్చింది, కరువొచ్చింది, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు, రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది. రైతులు ధైర్యంగా ఉండాలి. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు మీకు అండగా మేముంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు మహేష్, మనోహర్ రెడ్డి, రాయికల్ ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జగిత్యాల రూరల్ వైస్ ఎంపీపీ రాజేంద్రప్రసాద్, జగిత్యాల రూరల్, రాయికల్, సారంగాపూర్ మండలాల పార్టీ అధ్యక్షులు బాలముకుందం, కొల శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్క రవీందర్ రెడ్డి, నర్సింగాపూర్, రఘురాములకోట బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గడ్డం గంగారెడ్డి, కల్లూరి హరీశ్ కుమార్, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మాజి సర్పంచ్లు, జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల కార్యవర్గం, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తాయని బెంగ..

**ఇంటినుంచి వెళ్ళిపోయిన స్టూడెంట్**



**సికింద్రాబాద్, ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** ఇంటర్ పరీక్షలో ర్యాంకు తక్కువగా వస్తుందేమో నన్న భయంతో ఓ ఇంటర్మీడియట్ విద్యార్థిని ఇంటినుంచి వెళ్ళిపోయిన ఘటన ఇది. చిలకలగూడ ఎస్ఐ జ్ఞానేశ్వర్ కథనం ప్రకారం...సీతాఫల్మండి కి చెందిన ఏ.శ్రీనిధి (16) నారాయణ గూడ లోని నారాయణ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. ఇటీవల జరిగిన ఎగ్జామ్ లో తనకు తక్కువ మార్కులు వస్తాయేమో అని ఆందోళన చెందిన శ్రీనిధి ఇంట్లో ఎవరికి చెప్పా, పెట్టకుండా ఈనెల 4న ఇంట్లోనుంచి వెళ్ళిపోయినట్లు ఫ్యామిలీ మెంబర్స్ చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీనిధి ఆచూకీ ఎవరికైన తెలిసినట్లయితే చిలకలగూడ పోలీస్ స్టేషన్ లో తెలపాలని ఎస్.ఐ సూచించారు.

## ప్రత్యేక పూజలలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**గొల్లపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ లో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివ కళ్యాణ మహోత్సవం నవీన్ శర్మ ప్రత్యేక పూజలో నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మాజీ సర్పంచులు భీమా సంతోష్, రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్ ,పురం శెట్టి వెంకటేష్, ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ సింగారాపు కొమురయ్య మజ్జు క్యాస గంగన్న దాసరి వెంకటేష్ దాసరి నారాయణ కాసరపు ప్రవీణ్ గౌడ్, తడగొండ విజయ్, ఒర్సు విజయ్, చెవులమద్ది గంగాధర్, శ్రీధర్ గురిజల బుచ్చిరెడ్డి , నెరెళ్ళ మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు పాల్గొన్నారు.



# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
# సీనియర్ నాయకులకు సన్మానం



**భీమదేవరపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూరులో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయములో జెండాను ఆవిష్కరించారు. అనంతరం పృథ్వీరాజ్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ప్రస్థానం 1981లో ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్ లో అడుగుపెట్టి అంచలంచెలుగా ఎదిగి, నేడు 300 కు పైగా ఎంపీలతో పటిష్టంగా తయారైనదని అన్నారు. 2014 నుండి ఇప్పటి వరకు నరేంద్ర మోడీ సారథ్యంలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. రాబోయే ఎన్నికలల్లో దేశ ప్రజలు 400 లకు పైగా సీట్లు గెలిపిస్తారనే ప్రగాఢ విశ్వాసన్ని వ్యక్తం చేశారు. ఆ తరువాత రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశానుసారం టిఫిన్ బైటెక్ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బర్రె శ్యామ్ సుందర్, దొంగల కొమురయ్య, చాడ శ్రీనివాస్ రెడ్డి లకు సన్మానం చేసి గౌరవించారు. లంచ్ బైటెక్ లో ఎవరి ఇంటి నుండి వారు లంచ్ బాక్స్ తెచ్చుకొని ఆత్మీయంగా కలిసి తిన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గండు సారయ్య, ఊసకోయిల కిషన్, మూల రాము, గుండెల్లి సదానందం, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు, అంబీర్ కవిత, అయిత సాయి, వేముల ప్రసాద్, పోడేటి బిక్షపతి, బైరి సదా నందం, దొంగల రాణా ప్రతాప్, మ్యాకల రాజు, బండారి కర్ణాకర్, బొల్లంపెల్లి శ్యామ్, లక్కీరెడ్డి మల్లారెడ్డి, గుంటి ప్రవీణ్, అలుగు భాస్కర్, సంపత్, గుండెల్లి వేణు, నోముల బిక్షపతి, గద్ద రాజేందర్, కంచర్ల ధర్మన్న, ఎర్రగొల్ల రాజమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి గొడవలతో వ్యక్తి మిస్సింగ్

**సికింద్రాబాద్, ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** ఇంటి గొడవల కారణంగా ఓ వ్యక్తి ఇంటి నుంచి వెళ్ళిపోయిన ఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్.ఐ. జ్ఞానేశ్వర్ కథనం ప్రకారం మెట్టుగూడ కు చెందిన వి.మనీష్ (28) కు గత 3 ఏండ్ల క్రితం బీనా జోయెస్ తో వివాహం లయింది. అయితే ఇంట్లో తరచుగా గొడవలు జరగడంతో విరక్తి చెందిన మనీష్ ఇంటినుంచి ఈనెల 4న వెళ్ళిపోయినట్లు భార్య బీనా జోయెస్ చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫ్రెండ్స్, బంధువల వద్ద వెతికినా భర్త ఆచూకీ లభించలేదని ఆమె తన ఫిర్యాదు లో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపాను కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ పేర్కొన్నారు.



# తుక్కుగూడ సభకు తరలిన వంగర కాంగ్రెస్ నాయకులు



**భీమదేవరపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తుక్కుగుడలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం అధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకి హుస్నాబాద్ నియోజక వర్గం భీమదేవరపల్లి మండలం వంగర గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. గ్రామ అధ్యక్షుడు వొల్లాల రమేష్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే తుక్కుగూడలో సభ నిర్వహించిన తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఇప్పుడు కూడా ఈ సభ ద్వారా కేంద్రంలో పార్టీ అధికారంలోకి రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగర కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి శ్రీరామోజు మొండయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు యాదవ్, సీనియర్ నాయకులు వొల్లాల తిరుపతి, రఘునాయకుల బుచ్చిరెడ్డి, మారం సతీష్, నల్లగోని రమేష్, మర్రి రాజు, గడ్డం సంతు, బత్తిని శ్రీనివాస్, ఆర్. రాజయ్య, వొల్లాల తిరుపతి, మర్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ లో భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మహాదేవపూర్ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండల అధ్యక్షుడు ఆకుల శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ... 2014 నుండి ఇప్పటివరకు నరేంద్ర మోడీ సారథ్యంలో దేశాన్నిఅభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. పేదల కోసం దేశం కోసం పని చేసే పార్టీ బిజెపిఅని అనేక అభివృధి కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా ఉంటూ ప్రపంచ వ్యాప్తంగా భారత దేశం ఒక్క విశ్వ గురువు గా బోధించే స్థాయి కి బిజెపి పార్టీ ఎదిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంథని రాజేందర్, యువ మోర్చ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ లింగంపెల్లి జోగేశ్వర్ రావు, మండల ఉపాధ్యక్షుడు సోన్నారి శ్యామ్ సంపత్, వినోద్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవము



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోభారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అనంతరం జెండా ఆవిష్కరించిన బీజేపీ మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి. ఆయన మాట్లాడుతూ.... కేవలం 2 ఎంపీ సీట్లతో మొదలైన పార్టీ ప్రస్థానం నేడు 400 సీట్ల దిశగా దూసుకుపోతుందని, కార్యకర్తలే పార్టీ కి బలం అని. అధికారంలో ఉన్నా లేకున్నా కార్యకర్తలు పార్టీని కన్నతల్లిలా భావించి సిద్ధాంతానికి కట్టుబడి ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న బిజెపి కార్యకర్తలు మాత్రమే అని కార్యకర్తలకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పంతగి వెంకటేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బండి గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు తీగేలా శ్రీధర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి మండల కార్యదర్శిలు గుంటేటి సతీష్, దేవన్న, మండల బీజేవైఎంఉపాధ్యక్షులు మహేందర్, ఎస్.సి. మోర్చా ప్రధాన కార్యదర్శి సురేష్,మల్లేష్,మణిరజ్తదితరులు పాల్గొన్నారు.

# భాజపా ఆవిర్భావ దినోత్సవం



**మెట్ పల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ మాట్లాడుతూ... 1980 ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భవించడం జరిగింది పార్టీ ఆవిర్భావం దినోత్సవం ఏకాత్మ జాతీయవాద సిద్ధాంతాల పునాదులపై ఏర్పడి సమకాలిన గ్లోబల్ ట్రెండ్ అనుగుణంగా దేశ ప్రగతి ప్రజా సంక్షేమం నయా సాంకేతిక నైపుణ్యాలు ఆధారంగా వికసిత్ భారత్ నిర్మాణాన్ని చేపట్టి అన్ని వర్గాల ప్రజలను ఈ మహాయజ్ఞంలో భాగస్వామ్యం చేసి భారత్ను విశ్వగురువుగా నిలబెట్టాలనే అంకుటిత దీక్షతో దేశయోగ క్షేమానికి అంకితమైన ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ కలిగిన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ధోనికెల నవీన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా, బిజెపి నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్, ఎస్టి మోర్చా అధ్యక్షులు మన్నె గంగాధర్, జిల్లా కార్యక సభ్యులు గంప శ్రీనివాస్, బిజెపి పట్టణ బీజేవైఎం అధికార ప్రతినిధి జిల్లా బొడ్ల నరేష్ ప్రధాన కార్యదర్శి కుదుకల రఘు, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కలికోట శ్రీకాంత్, ఉపాధ్యక్షులు బోడ్ల నాగేష్, మద్దెల లావణ్య, కొయ్యల లక్ష్మణ్, మహిళా మోర్చా అధ్యక్షు అధ్యక్షురాలు పుల్ల సౌజన్య, కార్యవర్గ సభ్యులు వరలక్ష్మి సోమిరెడ్డి సునీత, నరసింహారెడ్డి జలంధర్, శ్రీనివాస్ బోడ్ల ఆనంద్ శాంతి కిరణ్ గోపవేని రమేష్ యాదవ్ లోలపు అనిల్, జుంగుల అనిల్ గౌడ్, కుమారు దేవరాజ్యం, భీమ్నాథ్ విజయ్, తల్లోజి భాస్కర్, ముక్క నరేష్, అరికల రాకేష్, సాయి ప్రసాద్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు



**మెట్ పల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామ టిఆర్ఎస్ నాయకులు కేడీసీసీ చైర్మన్ నరేష్ రెడ్డి వారి అనుచర వర్గం మరియు మెట్ పల్లి మండలం చెవులమద్ది గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో చేరారు. జువ్వాడి నర్సింగారావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలో చేర్చుకున్నారు. అనంతరం ఇన్చార్జ్ నర్సింగరావు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ చేసిన మోసాలు కాంగ్రెస్ పార్టీ బయట పెడుతున్నదని వారు జైలుకు పోవడం తధ్యమని అందుకే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని ప్రజలు నమ్మి గెలిపించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఇప్పుడు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఎంపీగా గెలిపిద్దామని జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని కలిసికట్టుగా అందరం ఏకతాటిపై ఉండి ఆయన గెలుపు కృషి చేద్దామని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నుండి మాజీ సర్పంచులు కార్యకర్తలు అన్ని గ్రామాల కార్యకర్తలు కాంగ్రెస్ లో పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎలాల జలపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, ఉప సర్పంచ్ మహేష్ రెడ్డి, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, బొల్లం రఘు, రాజేశ్వర్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు గంగుల మురళి పుట్టినరోజు పురస్కరించుకొని ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు, సిబ్బందికి అన్న ప్రసాద వితరణ చేశారు. పాల్గొన్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు, మర్రి భాస్కర్, క్యాషియర్ ఇల్లెందుల శ్రీధర్, గంగుల మురళి, చర్లపెల్లి అరుణ్ దీప్ గౌడ్, గుండ రాకేష్ తదితరులు

## భాజపా జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా వడ్డేపల్లి శ్రీనివాస్



**మెట్ పల్లి ఏప్రిల్ 6 (ప్రజామంటలు):** మెట్ పల్లి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా వడ్డేపల్లి శ్రీనివాస్ ని నియమించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తెలిపారు. నియామక పత్రాన్ని మెట్ పల్లి సీనియర్ అడ్వకేట్ వడ్డేపల్లి శ్రీనివాస్ కి అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి బాబు నూతనంగా బీజేపీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన వడ్డేపల్లి శ్రీనివాస్ ని వారి స్వగృహములో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. తనను బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించిన జిల్లా అధ్యక్షులకు సహకరించిన బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి బాబు, సీనియర్ నాయకులు రాంప్రసాద్, మిట్టపల్లి కృష్ణమూర్తి , దత్తాత్రేయ, గుంటుక హనుమాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## లలిత కళా సమితి ఆధ్వర్యంలో ఉగాది రంగస్థల నృత్య కేలి ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

### అధ్యక్షులు మట్టెల గంగాధర్



**మెట్ పల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** లలిత కళా సమితి వారి ఆధ్వర్యంలో ఉగాది రంగస్థల నృత్య కేలి కార్యక్రమం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది అనంతరం తెలంగాణ మొదటి పాత్రికేయుడు న్యూస్ రీడర్ స్వర్గీయ శాంతి స్వరూప్ అకాల మరణం ఎంతో బాధాకరమని ఆయన ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. లలిత కళా సమితి అధ్యక్షులు మట్టెల గంగాధర్ వాట్లాడుతూ.... ఆదివారం ఎస్సారెస్పీ గార్డెన్ లో శాస్త్రీయ జానపద నృత్యాలు కళా నాట్య విన్యాసాలు ఉంటాయని కార్యక్రమాన్ని కళాకారులు, కళాభిమానులు, కళాపోషకులు అందరూ వచ్చి వీక్షించాలని కోరుతున్నామని అలాగే సన్మాన కార్యక్రమం ఉంటుంది. సన్మాన గ్రహీతలు తిరు కోవెల లక్ష్మణ స్వామి ప్రముఖ కళాకారులు అలాగే సినీ నటులు గోధూరు మురళి వారికి సన్మానం ఉంటుంది పట్టణ గ్రామీణ ప్రజలు వచ్చి తిలకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మట్టెల గంగాధర్, టి. నవీన్ కుమార్, కోటగిరి చైతన్య, మర్రి భాస్కర్, శివానందం తదితరులు పాల్గొన్నారు.



## ఎంబిబిఎస్ పూర్తి చేసిన మిట్టపల్లి సుమ

### అభినందించిన కల్వకుంట్ల సుజిత్ రావు

**మల్లాపూర్ ఏప్రిల్ 6 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల్ మొగిలిపేట గ్రామానికి చెందిన మిట్టపల్లి సుమ ఎంబిబిఎస్ విద్యనభ్యసించి పూర్తి చేయడం జరిగింది. మారుమూల ప్రాంతం నుంచి ఎంబిబిఎస్ పూర్తి చేసిన మిట్టపల్లి సుమ ని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అభినందించి సన్మానం చేయడం జరిగింది. రానున్న రోజుల్లో పేద ప్రజలకు డాక్టర్ వృత్తిలో సేవ చేయాలని కోరారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు ఎనేడ్ల రాములు, ఎలాల జలపతి రెడ్డి, గంధం రాజేశం, మిట్టపల్లి మహేష్, మెట్ పల్లి కూన గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

## పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తాయని బెంగ.. ఇంటినుంచి వెళ్లిపోయిన స్టూడెంట్

**సికింద్రాబాద్, ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** ఇంటర్ పరీక్షలో ర్యాంకు తక్కువగా వస్తుందేమో నన్న భయంతో ఓ ఇంటర్మీడియట్ విద్యార్థిని ఇంటినుంచి వెళ్ళిపోయిన ఘటన ఇది. చిలకలగూడ ఎస్ఐ జ్ఞానేశ్వర్ కథనం ప్రకారం...సీతాఫల్మండి కి చెందిన ఏ.శ్రీనిధి (16) నారాయణ గూడ లోని నారాయణ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. ఇటీవల జరిగిన ఎగ్జామ్ లో తనకు తక్కువ మార్కులు వస్తాయేమో అని ఆందోళన చెందిన శ్రీనిధి ఇంట్లో ఎవరికి చెప్పా, పెట్టకుండా ఈనెల 4న ఇంట్లోనుంచి వెళ్ళిపోయినట్లు ఫ్యామిలీ మెంబర్స్ చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీనిధి ఆచూకీ ఎవరికైన తెలిసినట్లయితే చిలకలగూడ పోలీస్ స్టేషన్ లో తెలపాలని ఎస్.ఐ సూచించారు.



## రైతన్నలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

### మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇవ్వాలి

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**వేలేరు ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే నెరవేర్చాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేసారు. శనివారం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పిలుపుమేరకు జనగామ జిల్లా కేంద్రంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ.... వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి..రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలి. కౌలు రైతులకు హామీ ఇచ్చిన విధంగా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ధాన్యానికి మద్దతు ధర అందించడంతోపాటు 500 రూపాయల బోనస్ చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల రైతులు సాగునీరు అందక పంట నష్టపోయారన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు. దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచిన హామీలు పూర్తి చేయని కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నిరసన దీక్షలో బారాస నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులు పాల్గొన్నారు.



## కుష్టి వ్యాధి పై అవగాహన పెంచుకోవాలి

### జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్



**గొల్లపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో కుష్టి వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ కోరారు గత నెలలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు కుష్టి వ్యాధికి సంబంధించిన ఎల్ సి డిసి సర్వే నిర్వహించారు 59 కేసులు కాగా శనివారం గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డిఎం హెచ్ ఓ శ్రీనివాస్, డిపిఎమ్ఓ లెప్రసి ఇన్చార్జి దేవాసింగ్ 59 మంది రోగులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు ఇందులో ఇద్దరికీ కుష్టి వ్యాధి సోగినట్లు వ్యాధి నిర్ధారణ నిమిత్తం ట్రీట్మెంట్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపవైద్యాధికారి మాట్లాడుతూ శరీరంపై ఎక్కడైనా స్పర్శ లేని మచ్చలు ఉంటే వైద్యులను వెంటనే సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నరేష్ సిహెచ్ఓ శ్రీధర్, నరేందర్, రాము, లత, సూపర్వైజర్ ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







# వరుసగా రెండు విజయాలు

## ఐపిఎల్‌లో గతం కన్నా మెరుగ్గా హైదరాబాద్

**హైదరాబాద్,ఏప్రిల్ 6 (ప్రజా మంటలు):** ఐపీఎల్ 2024 అభిమానులను అలరిస్తోంది. బ్యాటర్ల బౌండరీల వరద, బౌలర్ల వికెట్ల వేట, ఫీల్డర్ల విన్యాసాలు అభిమానులకు ఫుల్ మజా పంచుతున్నాయి. ఈ క్రమంలోనే శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో చెన్నైసూపర్ కింగ్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఘనవిజయం సాధించింది. వరుసగా రెండు మ్యాచ్‌ల విజయంతో హైదరాబాద్ దూసుకుపోతోంది. వన్ సైడేడ్‌గా సాగిన ఈ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో చెన్నైని సన్‌రైజర్స్ చిత్తు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై 5 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. ముఖ్యంగా డెత్ ఓవర్లలో హైదరాబాద్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. నటరాజన్, భువనేశ్వర్ కుమార్, కమిన్స్, జయదేవ్ ఉనద్కత్ సీఎస్కే బ్యాటర్లను కట్టడి చేశారు. దీంతో చివరి 5 ఓవర్లలో చెన్నై 38 పరుగులే చేసింది. అనంతరం 166 పరుగుల లక్ష్య ఛేధనలో సన్‌రైజర్స్ బ్యాటర్లు చెలరేగారు. ఆరంభం నుంచే ధాటిగా బ్యాటింగ్ చేశారు. అభిషేక్ శర్మ(ఒశిరతిబరఠ÷ఖ ఃూరజీసపజీ) సునామీ ఇన్నింగ్స్‌తో ఛేధించాల్సిన లక్ష్యంలో సన్‌రైజర్స్ పవర్ ప్లేలోనే దాదాపు సగం పరుగులు చేసింది. అనంతరం ట్రావిస్ హెడ్, మార్క్రమ్ కూడా చెలరేగడంతో మరో 2 ఓవర్లు మిగిలి ఉండగానే హైదరాబాద్ లక్ష్యాన్ని పూర్తి చేసింది. అయితే ఈ మ్యాచ్ సాగుతుండగా ప్రేక్షకుల్లో చోటు చేసుకున్న ఓ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఓ పిల్లాడు చెన్నైసూపర్ కింగ్స్ అభిమానిగా మ్యాచ్ చూడడానికి మైదానానికి వచ్చాడు. చెన్నై జెర్సీ కూడా ధరించాడు. కానీ సన్‌రైజర్స్ బ్యాటింగ్ సమయంలో ఎందుకనో ఆ బుడ్డోడు మనసు మార్చుకున్నాడు. చెన్నైసూపర్ కింగ్స్ జెర్సీని తీసేసి సన్‌రైజర్స్ హైదరాబాద్ జెర్సీ ధరించాడు. ఆ బుడ్డోడు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు జెర్సీ ధరిస్తున్న వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు.

# కింగ్ విరాట్ కోహ్లీ అజేయ సెంచరీ

## 184 పరుగుల లక్ష్యాన్ని విధించిన బెంగళూరు



**జైపూర్,ఏప్రిల్6 (ప్రజా మంటలు):** కింగ్ విరాట్ కోహ్లీ అజేయ సెంచరీతో విధ్వంసం సృష్టించాడు. తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ పరుగుల వరద పారించాడు. దీంతో రాజస్థాన్ రాయల్స్ ముందు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు 184 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. విరాట్ కోహ్లీ(113)కి తోడు ఫాప్ డుప్లిసెస్(44) కూడా రాణించాడు. దీంతో ఓపెనర్లిద్దరూ కలిసి ఆర్సీబీకి అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. అయితే మిడిలార్డర్ విఫలం కావడంతో రావాల్సిన దాని కన్నా తక్కువే పరుగులే వచ్చాయి. కీలక వికెట్లతో రాజస్థాన్ స్పిన్నర్ చాహల్(2/34) సత్తా చాటాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ఓపెనర్లు విరాట్ కోహ్లీ, ఫాప్ డుప్లిసెస్ అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరు తొలి వికెట్‌కు 125 పరుగుల సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆరంభంలో జాగ్రత్తగా ఆడిన వీరిద్దరు క్రీజులో కుదురుకున్నాక ధాటిగా బ్యాటింగ్ చేశారు. పవర్ ప్లే ముగిసే సమయానికి ఆర్సీబీ 53/0 పరుగులు చేసింది. బౌల్ట్ వేసిన 9వ ఓవర్‌లో డుప్లిసెస్ 2 సిక్సులు బాదడానికి తోడు మూడు సింగిల్స్ రావడంతో 15 పరుగులొచ్చాయి. 10 ఓవర్లు ముగిసే సమయానికి ఆర్సీబీ స్కోర్ 88/0గా ఉంది. రియాన్ పరాగ్ వేసిన 11వ ఓవర్‌లో సిక్సు కొట్టి కోహ్లీ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కోహ్లీ 39 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. ఈ సీజన్‌లో కోహ్లీకి ఇది మూడో 50? స్కోర్. ఈ క్రమంలో జట్టు స్కోర్ కూడా 100 పరుగులు దాటింది. ఈ భాగస్వామ్యాన్ని 13వ ఓవర్‌లో లెగ్ స్పిన్నర్ యజుర్వేంద్ర చాహల్ విడదీశాడు. 2 ఫోర్లు, 2 సిక్సులతో 33 బంతుల్లో 44 పరుగులు చేసిన డుప్లిసెస్ బట్లర్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. దీంతో 125 పరుగుల వద్ద ఆర్సీబీ తొలి వికెట్ కోల్పోయింది. బర్గర్ వేసిన ఆ తర్వాతి ఓవర్లోనే ఒకే ఒక్క పరుగు చేసి ఔటైన ÷-లగెన్ మ్యాక్స్‌వెల్ మరోసారి నిరాశపరిచాడు. దీంతో 128 పరుగులకు ఆర్సీబీ 2 వికెట్లు కోల్పోయింది. అనంతరం అరంగేట్ర బ్యాటర్ సౌరవ్ చౌహాన్‌తో కలిసి కోహ్లీ ఆర్సీబీ స్కోర్‌ను 150 పరుగులు దాటించాడు. మరోసారి చెలరేగిన చాహల్ 18వ ఓవర్‌లో సౌరవ్ చౌహాన్(9)ను సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ చేర్చాడు. అనంతరం బర్గర్ వేసిన 19వ ఓవర్ నాలుగో బంతికి సింగిల్ తీసిన విరాట్ కోహ్లీ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 9 ఫోర్లు, 4 సిక్సులతో 67 బంతుల్లో సెంచరీ చేశాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో ఇదే తొలి సెంచరీ. ఐపీఎల్ కెరీర్‌లో కోహ్లీకి ఇది 8వ సెంచరీ. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సెంచరీలు చేసిన రికార్డు ఇప్పటికే కోహ్లీ పేరు మీద ఉన్న సంగతి తెలిసిందే. మొత్తంగా టీ20 కెరీర్‌లో కోహ్లీకి ఇది 9వ సెంచరీ. ఆవేష్ ఖాన్ వేసిన చివరి ఓవర్లో విరాట్ కోహ్లీ 3 ఫోర్లు బాదడానికి తోడు రెండు సింగిల్స్ కూడా రావడంతో 14 పరుగులువచ్చాయి. మొత్తంగా నిర్ణీత 20 ఓవర్లలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు 3 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. చివరి 5 ఓవర్లలో 54 పరుగులొచ్చాయి. 12 ఫోర్లు, 4 సిక్సులతో 72 బంతుల్లో 113 పరుగులు చేసిన కోహ్లీ, 5 పరుగులు చేసిన గ్రీన్ నాటౌట్‌గా నిలిచారు. జైపూర్ బౌలర్లలో చాహల్ 2, బర్గర్ ఒక వికెట్ తీశారు.

# పాండ్యాను ట్రోల్ చేయడం సరికాదు

## ఢిల్లీ జట్టు క్రికెట్ డైరెక్టర్ సౌరభ్ గంగూలీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్6 (ప్రజా మంటలు):** ఐపీఎల్ 17 సీజన్‌లో భాగంగా ఆదివారం ముంబయితో ఢిల్లీ తలపడనుంది. ప్రస్తుతం ఇరుజట్ల పరిస్థితి ఏమీ బాగోలేదు. ఢిల్లీ నాలుగు మ్యాచ్‌లు ఆడి ఒకే మ్యాచ్‌లో విజయం సాధించగా.. ముంబయి ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓటమిపాలై పాయింట్ల ఖాతా తెరవలేదు. దీంతో ఈ ఇరుజట్లు తలపడే మ్యాచ్ రసవత్తరంగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మ్యాచ్‌కు ముందు ముంబయి కెప్టెన్సీ మార్పు అంశంపై టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్, ఢిల్లీ జట్టు క్రికెట్ డైరెక్టర్ సౌరభ్ గంగూలీ మాట్లాడాడు. కెప్టెన్సీ విషయంలో అభిమానులు హార్దిక్ పాండ్యను ట్రోల్ చేయొద్దని, అలా చేయడం సరికాదని దాదా సూచించాడు.అభిమానులు హార్దిక్ పాండ్యను ట్రోల్ చేయొద్దు. ఇది కరెక్ట్ కాదు. ఫ్రాంచైజీ అతడిని కెప్టెన్‌గా నియమించింది. కెప్టెన్‌గా నియమించడం అనేది క్రీడల్లో సాధారణ విషయం. టీమ్ ఇండియాకైనా, ఫ్రాంచైజీ టీమ్‌కైనా ఒకరిని కెప్టెన్‌గా నియమిస్తారు. అయితే, హార్దిక్‌కు ముంబయి పగ్గాలు అప్పగించడమనేది అతడు చేసిన తప్పు కాదు. అది ఫ్రాంచైజీ యజమాని తీసుకున్న నిర్ణయం. ఇక, రోహిత్ శర్మ విషయానికొస్తే.. అతడు అద్భుతమైన ఆటగాడు. టీమ్‌ఇండియా, ఐపీఎల్‌లో ముంబయి తరఫున ఆటగాడిగా, కెప్టెన్‌గా అదరగొట్టాడు‘ అని గంగూలీ వివరించాడు. ఈ సీజన్ ఆరంభానికి ముందు ముంబయి కెప్టెన్‌గా రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యను నియమించిన సంగతి తెలిసిందే. ఇది ముంబయి.. ముఖ్యంగా రోహిత్ అభిమానులకు రుచించలేదు. పాండ్యను కెప్టెన్‌గా నియమించినప్పటినుంచి అతడిని ట్రోల్ చేస్తున్నారు. మైదానంలోనూ ’రోహిత్.. రోహిత్’ అంటూ నినాదాలు చేస్తూ హార్దిక్‌ను హేళన చేస్తున్నారు. అయితే, వీటిని అతడు పెద్దగా పట్టించుకోవడం లేదు.

# నా కుమారుడే ఇలా చేసివుంటే క్షమించేవాడిని కాదు

## పాక్ క్రికెటర్ అమీర్ రాకపై రమీజ్ రాజా వ్యాఖ్య

**లాహోర్,ఏప్రిల్6 (ప్రజా మంటలు):** ఫిక్సింగ్‌కు పాల్పడి శిక్షకు గురైన పాకిస్థాన్ క్రికెటర్ మహమ్మద్ ఆమిర్ మళ్లీ క్రికెట్‌లోకి అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాడు. తనపై విధించిన శిక్ష ఇప్పటికే పూర్తయిన సంగతి తెలిసిందే. టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ కోసం తనను పరిగణనలోకి తీసుకోవాలని ఆమిర్ బోర్డుకు విజ్ఞప్తి చేశాడు. ట్రైనింగ్ సెషన్స్‌కూ హాజరవుతున్నాడు. అయితే, ఆమిర్ నిర్ణయంపై పాకిస్థాన్ మాజీ ఆటగాడు రమీజ్ రజా అసహనం వ్యక్తంచేశాడు. కళంకితుడైన క్రికెటర్ మళ్లీ జాతీయజట్టులోకి రావాలనుకోవడం సరైంది కాదని వ్యాఖ్యానించాడు. ఒకవేళ తన కుమారుడే ఇలాంటి తప్పు చేసినా క్షమించే ప్రసక్తే లేదని రమీజ్ రజా స్పష్టం చేశాడు. మహమ్మద్ ఆమిర్ విషయంలో నా అభిప్రాయం సూటిగానే ఉంటుంది. ఫిక్సింగ్ చేసిన క్రికెటర్‌కు మద్దతుగా ఎప్పుడూ మాట్లాడలేను. నేనెప్పుడూ ఫిక్సింగ్ చేస్తానని గతంలో ప్రమాణం కూడా చేయలేదు. కానీ, అభిమానులు, సమాజం తెలుసుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. అతడు ఫిక్సింగ్‌కు పాల్పడినప్పుడు నేను లార్డ్స్ మైదానంలో వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నా. ఆ సమయంలోనే నేను ఫిక్సర్లను గుర్తించి వెల్లడించా. దీంతో నాపై కొందరికి తీవ్రమైన ద్వేషం కలిగిందని భావిస్తున్నా. మీడియా నుంచి నేను ఎంతలా విమర్శలు ఎదుర్కొన్నానంటే.. జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేను. ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో ఆమిర్ ఫిక్సింగ్ చేశాడు. ఇది పాకిస్థాన్ జట్టుకు తీవ్ర అవమానం. ఇప్పటివరకు అతడు దానిపట్ల సిగ్గు పడినట్లు ఎప్పుడూ కనిపించలేదు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com